ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 1 మార్చి 2026 | sunday 1 march 2026
సంపుటి: 27 సంచిక: 297 | Vol.No 27 Issue No .297
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కటుంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి28 : మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మిగతా 2లో..

## ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

- ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్
- శారద పీఠం భూములు కొనసాగింపు
- జలమండలికి కేటాయింపులు రద్దు
- అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి28 : సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ



సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు.

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ప్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల మిగతా 2లో..

## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

- కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర
- ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ
- తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర

హైదరాబాద్,ఫిబ్రవరి28: హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటలు ,, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం మిగతా 2లో..



## భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

- అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశం
- పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



హైదరాబాద్,ఫిబ్రవరి28 : ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గూడు మిగతా 2లో..

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

- నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి28 : హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట మిగతా 2లో..

## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వండి

**ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ను కలిసిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి**

మిగతా 2లో..



## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

- టీచర్‌ల జీతాలు తగ్గించాలని సూచిస్తారా
- విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్



హైదరాబాద్,ఫిబ్రవరి28 : ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం మిగతా 2లో..

## విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

- చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా
- దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు
- కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం



హైదరాబాద్,ఫిబ్రవరి28 : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా మిగతా 2లో..

## సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సాయిప్రసాద్

- పలువురు ఉద్యోగులు అభినందనలు



అమరావతి, ఫిబ్రవరి28 : ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ నుంచి ఆయన బాధ్యతలు మిగతా 2లో..

## బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం

- పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాలు
- సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు



కాకినాడ,ఫిబ్రవరి28 : కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో మిగతా 2లో..

## బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

- మృతులు కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన



న్యూఢిల్లీ,ఫిబ్రవరి28 :కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన మిగతా 2లో..

## పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

- సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం,
- ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి..
- సిఎం ఆదేశాలతో ఘటనా స్థలికి అనిత

విజయనగరం,ఫిబ్రవరి28 :కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ఆరా తసిన సిఎం అధికారులతో మాట్లాడారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటన గురించి అధికారులు తెలియజేశారు. దీంతో విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై మిగతా 2లో..



# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వండి

హైదరాబాద్,ఫిబ్రవరి28 : ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మరియు పింఛన్ మరియు ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ప్రతినిధులు ఈరోజు పర్యటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు భాగంగా 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పిన విషయం గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని తీర్పు ఇచ్చిన వేళ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వెంటనే 250 గజాల ఇంటి స్థలాన్ని ఉద్యమకారులకు ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి వెంటనే 250 గజాలు స్థలం ఉద్యమకారులకు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం కన్వీనర్ ఎండి రహీం, దీక్షి రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, రాఖ జీూజ నాయకులు నోముల వంశీ యాదవ్,గణేష్,దేవరకొండ నరేష్ జోగు గణేష్, మీసాల మహేష్,

## బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం

ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా గాయపడిన 8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. మృతుల్లో ఇప్పటి వరకు 11 మందిని పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అలాగే ఈ ప్రమాదంలో అనేమంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పేలుడు సమయంలో మొత్తం 30 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడుతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారు. పేలుడు శబ్దం విని స్థానికులు భారీగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి.

## బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

## పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

ఆరా తీశారు. ప్రమాదం జరిగిన సూర్య ఫైర్ వర్క్స్‌లో 20 మంది వరకు పని చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఘటనాస్థలానికి వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ స్పందించారు సీఎం. బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేలుడు ఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చంద్రబాబు తెలిపారు. బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సీఎం పర్యటన సందర్భంగా అక్కడ ఉన్న ఆమె.. హుటాహుటీన సంఘటన స్థలికి బయల్దేరి వెళ్లారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం. మృతులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పేలుడు ఘటనపై ఇంఛార్జి మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఘటనాస్థలికి వైద్యులను పంపించి తక్షణ వైద్యసాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సాయిప్రసాద్

స్వీకరించారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లోని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది.. కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ అధికారి సాయి ప్రసాద్ ఉమ్మడి ఏపీలోనే కాకుండా విభజిత ఎపి రాష్ట్రంలోనూ కీలక పదవులు నిర్వహించారు. జి.సాయి ప్రసాద్ స్వస్థలం.. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని మట్టిగుంట గ్రామం. రాష్ట్రంలో వివిధ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన ఆయన.. 2024 జూన్ నుంచి జలవనరల శాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలను కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019 నుంచి 2014 మధ్య కాలంలో ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్ 29న ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.

## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

## ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి.. పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి.. సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకో బోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం.. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి..మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే.. జూన్ 2 తెలంగాణ కు పండుగ.. పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు. కోకాపేటలో

శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు.

పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమ య్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం. వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటిఫైబుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం. కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి.మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కార్యక్రమంలోహెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరపున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను. పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు. వాస్తవాలు కప్పి పుచ్చి అక్రమార్కులకు వంత పాడిన వారి గుర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూముల అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను.కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా అని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చి పేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి. భూదాన్ భూములు వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను. పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు. బాధ్యత లేని ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ మాత్రం పేదలను మోసం చేసిన వారిని కాపాడేలా హంగామా చేయడం రాజకీయ దిగజారుడుతనం అని మంత్రి తుమ్మల మండిపడ్డారు.

## విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామిజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది అని తెలిపారు.. 10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారని పేర్కొన్నారు. ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.. కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు, క్రషర్లు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని, లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ.. హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా అని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా.. తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని హరీశ్‌రావు తెలిపారు. దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని.. దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని నిలదీశారు. స్వామిజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారని తెలిపారు.

కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు.. ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేవుని మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు.. నీకేదో పోయేగాలం దాపురించింది, ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుందని అన్నారు. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే అని.. ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వమని స్పష్టం చేశారు.

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలు దేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించా మని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపా మని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించా మన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నుతుల్బఖీలోచేయించా మన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.

కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి. ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తెలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని వేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

## 6వ వార్డులో వీధిలైట్లు ఏర్పాటు చేపించిన కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి



బెల్లంపల్లి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర ): బెల్లంపల్లి పట్టణం 6వ వార్డులో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి స్పందించారు. మున్సిపల్ కమిషనర్, అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆమె చొరవతో శనివారం వార్డులో అవసరమైన ప్రాంతాల్లో వీధిలైట్లు అమర్చడం, పనిచేయని లైట్లను మరమ్మతు చేయడం జరిగింది. వీధిలైట్లు ఏర్పాటుతో రాత్రి వేళల్లో రాకపోకలకు సులభమవడంతో సమస్యను వెంటనే పరిష్కరించిన పలువురు బస్తీ వాసులు ఆమెను అభినందించారు..

## ఇందిరమ్మ కాలనీ సమస్యలపై చైర్ పర్సన్ కు కౌన్సిలర్ వినతిపత్రం



బెల్లంపల్లి ,ఫిబ్రవరి 28: బెల్లంపల్లి పట్టణం 2వ వార్డులోని ఇందిరమ్మ కాలనీ ప్రజలు గత 15 సంవత్సరాలుగా రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండటం, చెత్త పేరుకుపోవడం, రహదారులు దెబ్బతినడం వంటి సమస్యలతో కాలనీ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సమస్యలను గుర్తించిన 2వ వార్డు కౌన్సిలర్ నిచ్చకోల వంశీకృష్ణ మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి కి వినతిపత్రం అందచేసి, వెంటనే రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఏర్పడిన పాలకవర్గం ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ దావా స్వాతి సమస్యలను సానుకూలంగా స్వీకరించి, అతి త్వరలో ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని కౌన్సిలర్ వంశీకృష్ణ తెలిపారు . ఇప్పటికైనా మా కాలనీకి పక్కా రోడ్లు, సక్రమమైన కాలువలు ఏర్పాటవుతాయా?" అని ప్రజలు వేచిచుస్తున్నారు . కొత్త పాలకవర్గం రాజకీయ లెక్కలు పక్కనపెట్టి, వార్డ్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. ఇందిరమ్మ కాలనీ ప్రజల 15 ఏళ్ల నిరీక్షణకు నిజంగా ముగింపు పలుకుతుందా? లేక మరోసారి హామీలకే పరిమితం అవుతుందా? అన్నది కాలమే నిర్ణయించాల్సి ఉంది.

## తాండూర్‌లో సామాజిక తనిఖీ: రికవరీ ఆదేశాలు



బెల్లంపల్లి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర ): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) సామాజిక తనిఖీ ప్రజా వేదికను శుక్రవారం తాండూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందం తమ నివేదికను వెల్లడించింది. నివేదిక ప్రకారం సుమారు రూ. 1.40 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. ఈ మొత్తాన్ని సంబంధిత అధికారుల నుంచి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రూపాయి దుర్వినియోగమైనా అది అక్రమమేనని తనిఖీ బృందం స్పష్టం చేసింది. అయితే సమావేశం ముగిసిన అనంతరం సామాజిక తనిఖీ బృందం అధికారులు మరియు ఉపాధి హామీ పథకం సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు సామూహికంగా “విజయ సంకేతం” (విక్టరీ సైన్) ప్రదర్శించడం అక్కడ ఉన్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. దుర్వినియోగం జరిగినట్లు వెల్లడించిన సమావేశం అనంతరం ఆ విజయ సంకేతం ఎందుకో అనే ప్రశ్న పలువురిలో తలెత్తింది. ఇక గతంలో మాదిరిగా మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో కాకుండా ఈసారి సమావేశ మందిరంలో కార్యక్రమం నిర్వహించడం కూడా చర్చనీయాంశంగా మారింది.

# అకాల వర్షానికి అష్ట కష్టాలలో మొక్కజొన్న రైతులు

**పూర్తిగా నేల మట్టమైన మొక్కజొన్న.**
**రైతులను కష్టాల నుండి ప్రభుత్వమే కాపాడాలి.**
**ఓ దేవుడా ఎక్కడున్నావ్ అయ్యా అంటూ మొక్కజొన్న రైతుల ఆర్తనాదాలు.**

జూలూరుపాడు మార్చి 1 ( విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల పరిధిలో గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న తీవ్ర నష్టాన్ని చదువు చూసిన మొక్కజొన్న రైతులు లబో దివో అంటూ బాధిత రైతుల ఆవేదనలు పత్తి పంట రైతులను నిండా ముంచింది దాని నష్టాలను పూడ్చుకోవాలనే ఆలోచనతో రైతులు మొక్కజొన్న వైపు చూశారు. జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామంలో సాధన లక్ష్మయ్య అనే రైతు పత్తి పంట సాగు నష్టాల నుంచి బయటికి రావడానికి మొక్కజొన్న ఎంచుకున్నారు. అకాల వర్షంతో కుదైలైపోయిన రైతులు ప్రభుత్వం వైపు చెయ్యి చాచాల్సిన పరిస్థితి ఏర్పడింది.



**సాధం లక్ష్మయ్య రైతు యాదవ నగర్.**

పత్తి పంట అనావృష్టితో ఆగం చేసింది ఆ కష్టాల నుండి ఒడ్డు ఎక్కే ప్రయత్నంగా మొక్కజొన్న వేశాను కానీ మొక్కజొన్న అకాల వర్షానికి పుట్టెడు దుఃఖాన్ని మిగిల్చింది. పత్తిలో ఎకరాకు 50 వేలు నష్టపోయిన రైతు మొక్కజొన్నతో మరో 35000 నష్టాన్ని మిగిల్చింది. మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలంటు ఆ యువ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**సాదం అంజిబాబు యాదవ్ నగర్ రైతు.**

**దేవుడనే వాడికి జాలి దయ**




8 ఎకరాలు ఒక పత్తి చేను సాగు చేయగా ఏకంగా మూడు లక్షలు నష్టాన్ని చవీ చూడాల్సి వచ్చింది ఎలాగైనా ఈ నష్టం నుంచి బయటపడాలని మొక్కజొన్న వేస్తే ఇంకా మరింత అప్పుల ఊపులో కి నెట్టింది రైతును కష్టాల నుండి ప్రభుత్వమే ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు పంట నష్టాలను ప్రభుత్వానికి నివేదిక ద్వారా అందించి మొక్కజొన్న రైతుల కష్ట కాలాలు నుండి రైతులు కాపాడాలని రైతు బాగుంటేనే దేశ బాగుంటుంది ఆయన నినాదంలో రైతుల పట్ల సిద్ధ శుద్ధి చూపించాలని రైతు సంఘాలు కోరుకుంటున్నాయి.

## అగాపే గుడ్ షెఫర్డ్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




జనగామ, ఫిబ్రవరి28(విజన్ ఆంధ్ర): అగాపే గుడ్ షెపర్డ్ హై స్కూల్ (AGS), జనగాంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. మొత్తం 127 ఎగ్జిబిట్స్ ను విద్యార్థులు రూపొందించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ డా. ఖ. వీ. జాన్, మరియు కరస్పాండెంట్ ఖ. వీ. జయమణి జాన్ ముఖ్య అతిథులుగా హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారులు చేసిన కృషిని మనమంతా అభినందించాలని, ఇతరులను అభినందించడం వారి ఉత్సాహాన్ని పెంచుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అందరూ బాల శాస్త్రవేత్తలుగా కనిపిస్తున్నారని ప్రశంసించారు.న్యాయనిర్ణేతలుగా డాక్టర్ క్యారల్, సెరీనా విగ్ మరియు పేర్ని స్వరూప వ్యవహరించారు. ఉత్తమ ప్రదర్శనలు కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ టి. రాజు, వి. శ్రీనివాస్ , కృష్ణమూర్తి, నందకిశోర్, కె. మార్టిన్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తే నేటి పిల్లలే రేపటి శాస్త్రవేత్తలవుతారని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న జ్ఞానాన్ని వెలికితీయడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు విశేషంగా హాజరై అభినందించారు.

## రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం -టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి విజన్ ఆంధ్ర బ్యూరో (ఫిబ్రవరి 28): సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నాయకత్వంలో పదేళ్ల యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఈ దేశంలో ని గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా నిలబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని తెచ్చి దేశ ప్రజలకు ప్రతీ ప్రభుత్వ వ్యవస్థ జవాబుదారీ గా ఉండేలా, ప్రతీ సమాచారాన్ని ప్రజల ముందు ఉంచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాజకీయంగా ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నష్టపోతుందని తెలిసినా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన చరిత్ర సోనియా గాంధీ, రాహుల్ గాంధీలదని తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం తో పాటు ఇక్రిశాట్, బిహెచ్ఈఎల్, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ ( ఏద్దు మైలారం) పఠాన్ చేరు లో బిడిఎల్, ఐడిపిఎల్ లాంటి ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలను తెలంగాణ ప్రాంతం లో ఏర్పాటు చేసిన చరిత్ర రాహుల్ గాంధీ ముత్తాత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, నాయనమ్మ ప్రధాని ఇందిరా గాంధీ లదని అన్నారు. ఈ దేశం లోని యువతి యువకులకు 18 ఏళ్ల కే ఓటు హక్కు కల్పించి వారి ఎదుగుదలకు అవకాశం కల్పించింది ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ లే ఈ దేశం లో ని యువతి యువకుల ఉద్యోగాల కల్పన కోసం ఐటి రంగాన్ని ప్రవేశ పెట్టి ఐటి రంగాన్ని అభివృద్ధి చే యడమే కాకుండా ఈనాడు మనం ఉపయోగిస్తున్న సెల్ ఫోన్ ల కు బీజం అనాడు రాహుల్ గాంధీ నాన్న , మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తెచ్చిన టెలికాం విప్లవమే కారణం ఈరోజు ఫలితాలు అనుభవిస్తున్న ఈనాటి యువతి యువకులు ఈ విషయాన్ని గ్రహించండని ఆయన గుర్తు చేశారు. అందుకే ఈ దేశం ఉద్యోగ, వ్యవసాయపరంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాలి. ఈ దేశ ప్రజలు రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలి అని ఆయన కోరారు.

## సేయింట్ మేరీ స్కూల్ లో సైన్స్ ఫెయిర్



బెల్లంపల్లి ఫిబ్రవరి 28 ( విజన్ ఆంధ్ర ): బెల్లంపల్లి పట్టణంలోని సెంట్ మేరీస్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిస్తూ ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి హాజరయ్యారు .కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లుచింతల వసంత,డికొండ పద్మ, జంగం కల్పన, వంశీకృష్ణ,పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నమూనాలను ఆసక్తిగా పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, శక్తి సంరక్షణ వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం భవిష్యత్తులో గొప్ప విజయాలకు దారితీస్తుందని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌ల ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానంపై ఆసక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకువారికీ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు దావరమేష్, పీక లక్ష్మన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## షైన్ పాఠశాలలో అలరించిన సైన్స్ దినోత్సవ వేడుకలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 ( విజన్ ఆంధ్ర ) : సివి రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు హనుమకొండలోని రామ్ నగర్ షైన్ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. భౌతిక, రసాయనిక, జీవ,వృక్ష శాస్త్రాలకు సంబంధించి అనేక రకాల ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసిన అనేక రకాల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మొత్తం సైన్స్ తో ముడిపడి ఉంటాయని సైన్స్ లేకుండా ప్రపంచం ముందుకు సాగటం కష్టమని వివరించారు... అందుకు తగ్గట్టుగా నేటి విద్యార్థులు సైన్స్ను ఒక సబ్జెక్టుగా కాకుండా విద్యార్థులు జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ అనేది మంచికి వాడితే మెరుగైన ఫలితాలు ఇస్తుందని చెడుగా వాడితే అది మానవ మనుగడకే ప్రమాదం అని సూచించారు విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ గొప్పగా వాడుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆశించారు ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ మూగల రామకుమార్, షైన్ ఉన్నత పాఠశాల రాంనగర్ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు

బెల్లంపల్లి , ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 5, 6 తేదీల్లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పర్సనల్ హెచ్ఓడి రాజేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి ఏరియా సింగరేణి యాజ మాన్యం ఆధ్వర్యంలో ఈ నెల 5న మాదారం టౌన్ షిప్ కమ్యునిటీ హాల్, 6న గోలేటి సింగరేణి స్కూల్ మైదానంలో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని . ఈ పోటిల్లో మహిళలు అందరు పాల్గొనాలనీ వారు కోరారు. మహిళా దినోత్సవం ప్రధాన వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న మహిళలు జీయం కార్యాలయంలో ఈ నెల 6 మధ్యాహ్నం లోపు తమ పేర్లను పర్సనల్ డిపార్ట్మెంట్ లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు..

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

## కొలువుల కోసం కొట్లాట.. మహా ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు

## స్థానిక యువతకు అవకాశం ఇవ్వకపోతే ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటాం

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 ( విజన్ ఆంధ్ర ): కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. శనివారం కొలువుల కోసం కొట్లాట పేరిట హన్మకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఉద్యోగాలు మాకే కావాలి అనే బలమైన నినాదంతోనే నాడు కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని, కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాక, తెలంగాణ యువతకు 95 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే 95 శాతం స్థానికత దక్కేలా రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దేనని, తెలంగాణ రాష్ట్రం రావడం వల్లే కాజీపేటకు ఈ కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, ఇక్కడ పరిశ్రమలు రావాలని ముఖ్యంగా మన స్థానికులకు ఉపాధి ఉద్యోగాలు దొరకాలని మనం కోరుకున్నామన్నారు. కానీ ఈరోజు ఫ్యాక్టరీ వచ్చినా.. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, నాడు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం..దేవాదాయ శాఖకు చెందిన 150 ఎకరాల భూములను హైకోర్టు నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకొని మరీ కోచ్ ఫ్యాక్టరీ కోసం ఇచ్చిందని అన్నారు. కేవలం భూములు ఇవ్వడమే కాదు కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం నాడు బీఆర్ఎస్ ఎంపీలు రైల్వే మంత్రిని కలిసి, పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారని, ఆనాడు దేశంలో కోచ్ ఫ్యాక్టరీల అవసరమే లేదని మనకు సమాధానం చెప్పిన బీజేపీ ప్రభుత్వం.. ఆ తర్వాత అస్సాం, లాతూర్ మహారాష్ట్రలలో కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసి తెలంగాణకు మాత్రం మొండిచేయి



చూపిందన్నారు. కోచ్ ఫ్యాక్టరీ అడిగితే వ్యాగన్ ఫ్యాక్టరీ పెడతామన్నారని,అసలు ఇప్పుడు ఇక్కడ కడుతున్నది వ్యాగన్ ఫ్యాక్టరీనా? లేక కోచ్ ఫ్యాక్టరీనా? అన్న దానిపై ఇప్పటివరకు కనీసం గెజిట్ నోటిఫికేషన్ కూడా రాలేదని, వెంటనే దీనిపై స్పష్టతనిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. మహారాష్ట్రలోని లాతూర్ వ్యాగన్ ఫ్యాక్టరీలో 70 శాతం స్థానికులకే రిజర్వేషన్ ఇచ్చారని, మరి తెలంగాణలో మన కాజీపేట యువతీ యువకులకు ఎందుకు ఆ రిజర్వేషన్ కల్పించడం లేదని,మహారాష్ట్రకు ఒక చట్టం, తెలంగాణకు ఒక చట్టం ఉంటుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు బీజేపీకి 8 మంది, కాంగ్రెస్ కు 8 మంది ఎంపీలను గెలిపిస్తే వాళ్లు తెలంగాణకు చేస్తున్న నిర్వాకం ఇదేనా అని, ఇక్కడ కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎంపీ స్థానికుల ఉద్యోగాల గురించి ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు వచ్చి ఇక్కడ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేస్తామని అంటున్నారని, భూములు ఇచ్చిన నిర్వాసితులకు, స్థానికులకు లాతూర్ తరహాలో 70 శాతం రిజర్వేషన్ కల్పించకుండా ప్రారంభోత్సవానికి వస్తే..ఎక్కడికక్కడ అడ్డుకుంటామని,బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా నిలదీస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారు. ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, నాడు కేసీఆర్ ఆటో డ్రైవర్లకు క్వార్టర్లీ టాక్స్ రద్దు చేశారని,5 లక్షల బీమా సౌకర్యం కల్పించారని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి, ఆటో డ్రైవర్ల డిమాండ్లను నెరవేర్చాలని, వారికి ఆర్థిక సహాయం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒకప్పుడు దేశంలోనే ప్రసిద్ధి గాంచిన కాజీపేట జంక్షన్ ప్రాధాన్యత రోజురోజుకూ తగ్గిపోతోందని, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంకు రైల్వే జోన్ ఇచ్చినట్లుగానే, కాజీపేటను కూడా తక్షణమే రైల్వే జోన్ గా ప్రకటించాలన్నారు. బడే భాయ్.. ఛోటే భాయ్ అంటూ మాట్లాడే రేవంత్ రెడ్డి.. కాజీపేట జంక్షన్ ను రైల్వే జోన్ గా ఎందుకు చేయించడం లేదని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి అడగడం లేదని, కాంగ్రెస్ ఎంపీలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదని, తాను చేసిన అవినీతిని కేంద్రం బయటపెడుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నారా.. అన్నారు. కాజీపేటలో స్థానికుల ఉద్యోగాల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని,ఈ అంశంపై రాజ్యసభలోనూ బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామన్నారు. ఈ కార్యమానికి బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి,ఆరూరి రమేష్,శంకర్ నాయక్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, సదానందం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'హాక్ విత్ ఏఐ' హ్యాకథాన్‌కు విశేష స్పందన

### -'కేఎల్‌హెచ్'లో ఘనంగా నేషనల్ ఏఐ సమ్మిట్-26



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) : కేఎల్‌హెచ్ ఏసీఎం స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ స్టూడెంట్ సమ్మిట్–26 ఘన విజయాన్ని సాధించిందని కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు ఇంజి లక్ష్మణ్ హవీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేసినట్లు చెప్పారు. జాతీయ స్థాయి 24 గంటల 'హాక్ విత్ ఏఐ' హ్యాకథాన్ ఈ సమ్మిట్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ సమ్మిట్‌కు దేశ వ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు. దేశంలోని వివిధ విద్యాసంస్థల నుంచి 750కు పైగా జట్లు, సుమారు 3,500 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి హైర్లెక్స్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజి ఆఫ్ తెలంగాణ(డీఈఈటీ), తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ చేంజి–డీట్), టీఎస్ ఏఆర్ఓ లాబ్స్, రీజెన్, క్వాడ్రిక్ ఐటీ, గ్లోబల్ డిగ్రీ సంస్థలు భాగస్వామ్యంగా నిలిచాయన్నారు. ప్రిన్సిపాల్ డా.ఎల్.కోటేశ్వరరావు మార్గదర్శకత్వంలో, ఫ్యాకల్టీ కన్వీనర్ డా.మునిరాజు నాయుడు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

## పౌర హక్కుల పై అవగాహన సదస్సు



కల్లూరు,ఫిబ్రవరి28(విజన్ ఆంధ్ర ): మండలంలోని పేరవంచ గ్రామపంచాయతీలో శనివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. కల్లూరు మండలం తహసిల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని తెలిపారు. ప్రతి పౌరుడు కి హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని ఆయన గుర్తు చేశారు, సమాజంలో ఎటువంటి వివక్షత లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం పౌరులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని వాటిని ఉప యోగించుకోవాలని కోరారు.

# మాగ్నెట్ పాఠశాలలో అట్టహాసంగా 'సైన్స్ డే' వేడుకలు

## విద్యార్థుల ప్రయోగాల ప్రదర్శన అమోఘం

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 28(విజన్ ఆంధ్ర): స్థానిక మాగ్నెట్ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రం పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ 'సైన్స్ ఎగ్జిబిషన్' సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి రూపొందించిన వివిధ రకాల సైన్స్ మోడల్స్ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విద్యార్థుల ప్రతిభ అమోఘం: కరెస్పాండెంట్ ఎం.డి. వాజీద్

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల కరెస్పాండెంట్ ఎం.డి. వాజీద్ ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, వినూత్న ఆలోచనలను వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మాగ్నెట్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అమోఘం," అని కొనియాడారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్‌పై విద్యార్థులు పట్టు సాధించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఎపాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎవరి సహాయం లేకుండా స్వతహాగా రకరకాల సైన్స్ నమూనాలను తయారు చేసి ప్రదర్శించడం వారి ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తుందన్నారు. సౌరశక్తి, పర్యావరణ పరిరక్షణ, రోబోటిక్స్, వ్యర్థాల నిర్వహణ, డార్క్ రూమ్ వంటి అంశాలపై విద్యార్థులు చేసిన ఎక్స్పరిమెంట్లు, వాటిని సందర్శకులకు వారు వివరించిన తీరు



ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచిందని ఆయన వివరించారు.

తల్లిదండ్రుల హర్షం : ప్రతి ఏటా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం మాగ్నెట్ పాఠశాల ఇలాంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టడంలో ఎప్పుడూ ముందుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఎఈ సైన్స్ ఫెయిర్‌లో కరిక్యులం డైరెక్టర్ వినోద్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎండి ఆసిఫ్, ఉపాధ్యాయ బృందం మంజుల, మౌనిక, ఈశ్వరి, మహాలక్ష్మి, దివ్యశ్రీ, సిబ్బంది, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# పేదల ఇల్లు కూల్చడం అన్యాయం

### అరుణోదయ సాంస్కృతిక అధ్యక్షురాలు విమలక్క



ఖమ్మం, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)వెలుగుమట్ల భూదాన భూముల్లో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గమైన చర్య అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క అన్నారు. శనివారం సాయంత్రం భూదాన భూముల్లో పేదల ఇండ్లు కూలగొట్టిన ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం అక్కడే ఉన్న బాధితులతో మాట్లాడారు. అక్కడ ఉన్న పేదలు విమలక్కను చూసి కంటతడి పెట్టుకుని, వారి గోడు వెళ్ళబోసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నామని, రెక్కాడితే కానీ డొక్కాడని మేమంతా అప్పో సప్పో చేసుకొని ఇల్లు కట్టుకున్నామన్నారు. ఇప్పుడు ఇళ్లను కూలిస్తే మాకు దిక్కు ఎవరని బోరున విలపిస్తూ తెలిపారు. భాదితులతో మాట్లాడి సంఘటన పూర్వపరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ... పేదలపై ప్రభుత్వం ఇలా చేయడం సరికాదన్నారు. భూదాన్ భూముల్లో పేదల ఇల్లు కట్టుకుంటే వారికి పట్టాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం దగ్గరుండి కూల్చడం ఎంతవరకు సబబు అన్నారు. పాలకులు ఎవరైనా పేదలకు ఒరిగేది ఏమీ లేదని, పేదల పట్ల పాలకులకు చిన్నచూపు ఉంటూ వస్తుందన్నారు. అక్కడే ఇల్లు కట్టించేంతవరకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తరఫున మేమంతా అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. పేదల ఇళ్ల స్థలాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని, ఆమె పేదలకు భరోసానిచ్చారు. అనంతరం అంబేద్కర్ భవన్లో ఉన్న బాధితులను పరామర్శించి కన్నీళ్లు పెట్టుకుంటున్న మహిళలను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పర్శ అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షులు కాకి భాస్కర్, ప్రముఖ అడ్వకేట్ మేకల సుగుణరావు, అరుణోదయ మల్సూర్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "షి" రైజ్ ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు,**
**కాంగ్రెస్ నాయకులు**
**శ్రీ తిరుమల పద్మావతి గార్డెన్ లో రెండు రోజులపాటు ఎగ్జిబిషన్ సేల్**



బోడుప్పల్,ఫిబ్రవరి28(విజన్ ఆంధ్ర) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని తిరుమల పద్మావతి గార్డెన్‌లో "షి" రైజ్ సీజన్ 2 ఎగ్జిబిషన్ సేల్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సిసా వెంకటేష్ గౌడ్,భూక్యా సుమన్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఫిబ్రవరి ఫిబ్రవరి 28, మార్చి01 తేదీలలో ఎగ్జిబిషన్ సేల్ కొనసాగుతుందని, మహిళలు, చిన్నారులకు, సకుటుంబ సమేతంగా అందరికీ నచ్చే, అందరూ మెచ్చే అధునాతన డిజైన్లలో అన్ని రకాల వస్త్రాలు, దుస్తులు, సాంప్రదాయ వంటకాలు, గృహ ఉపకరణాలు అన్ని సరసమైన ధరలలో ఒకేచోట లభిస్తాయని అవకాశాన్ని బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# మా ఉపాధిని దెబ్బతీయొద్దు..

**టెస్కో ద్వారానే విద్యాసంస్థలకు వస్త్ర ఉత్పత్తులను పంపిణీ చేయాలి**
**టెండర్ విదానాన్ని వెంటనే రద్దు చేయాలి**
**ప్రైవేటు సంస్థలకు మళ్లించేందుకు కుట్రలు చేయొద్దు..**
**హ్యాండ్లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీల సమాఖ్య ప్రతినిధులు**

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 ( విజన్ ఆంధ్ర ) ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న వివిధ విద్యాసంస్థలు, వివిధ శాఖలకు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (టెస్కో) ద్వారా మాత్రమే వస్త్ర ఉత్పత్తులను అందించాలని హ్యాండ్లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీల సమాఖ్య ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హ్యాండ్లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీల సమాఖ్య ప్రతినిధులు మాట్లాడారు. ఇటీవల టెండర్ విధానం ద్వారా వస్త్ర ఉత్పత్తులను సరఫరా చేసేందుకు గాను కొన్ని ప్రైవేటు సంస్థలకు మళ్లించేందుకు కుట్రలు చేస్తూ చేనేతల ఉపాధిని దెబ్బతీసే కుట్రలు



చేస్తున్నారని, ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి చేనేతలను కాపాడాలని వారు కోరారు. రాష్ట్ర సర్కారు చేనేతలు నిరంతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తేదీ 11.03.2024న జీవో ఎంఎస్.నెం.1 ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ (టెక్స్ టైల్స్) శాఖ ద్వారా జీవో ఇచ్చారని, అయితే, పై జీవోను పక్కనబెట్టి ఇతర సంస్థల ద్వారా కొనుగోళ్లు చేయాలనే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే అవసరమైన బెడ్ షీట్లు, కార్పెట్లు, ఇతర బెడ్డింగ్ మెటీరియల్ కోసం టెస్కో సంస్థకు ఆర్డర్లు జారీచేసి, రాష్ట్రంలోని వేలాది మంది చేనేత కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని కోరారు. సమావేశంలో హ్యాండ్లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాశబత్తుల కుమారస్వామి, కోశాదికారి అడిగొప్పుల సంపత్, ఉపాధ్యక్షుడు ఎలుగం సాంబయ్య, జాయింట్ సెక్రటరీ దువ్వల రాజేందర్, ఆర్గనైజర్లు కూరపాటి సంపత్, ఎలుగం ఓంప్రకాశ్, డైరెక్టర్లు శామంతుల శంకర్ లింగం, వలుస కిరణ్, వావిలాల భిక్షపతి, బూర వేణుమాధవ్, సలహాదారులు ఎలుగం పెద్ద భద్రయ్య, ఎలుగం వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బిజెపి శాసనసభా పక్ష సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(విజన్ ఆంధ్ర)రానున్న తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు బిజెపి శాసనసభా పక్ష సమావేశంను కామారెడ్డి ఎమ్మెల్యే, బిజెపి శాసనసభాపక్ష ఉపనేత కాటిపల్లి వెంకటరమణారెడ్డి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కీలక భేటీలో.. ఎమ్మెల్సీ సీ.అంజిరెడ్డి, బిజెపి శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శాసనసభాపక్ష ఉపనేత, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పవార్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్స్‌లో విజయరత్న విద్యార్థుల సత్తా

**అంతర్జాతీయ వేదికపై విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన....**
**142 మెడల్స్ సాధించిన ఘనత**




బోడుప్పల్, ఫిబ్రవరి 28(విజన్ ఆంధ్ర): విజయరత్న పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను అంతర్జాతీయ వేదికపై చాటుతూ ఒలింపియాడ్స్‌లో విశేష విజయాలను నమోదు చేశారు. 2025 26 విద్యా సంవత్సరానికి గాను సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన పలు అంతర్జాతీయ పోటీలలో విద్యార్థులు మెడల్స్ వర్షం కురిపించారు. అంతర్జాతీయ మాథమెటిక్స్ ఒలింపియాడ్‌లో 46 గోల్డ్ మెడల్స్‌తో పాటు 3 జోనల్ మెడల్స్, జాతీయ సైన్స్ ఒలింపియాడ్‌లో 31 గోల్డ్ మెడల్స్, అంతర్జాతీయ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌లో 34 గోల్డ్ మెడల్స్ మరియు 1 జోనల్ మెడల్, అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో 28 మెడల్స్ సాధించి మొత్తం 142 మెడల్స్‌ను కైవసం చేసుకున్నారు. ఈ విజయాలతో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. విద్యార్థులు సాధించిన గోల్డ్ మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను పాఠశాల డైరెక్టర్లు కె. విజయసేనా రెడ్డి, ఎం. నరేంద్రనాథ్, ఎం. నరసింహారావు, కె. శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కృషి, పట్టుదల మరియు అంకిత భావం ఈ విజయాలకు కారణమని తెలిపారు. ఉపాధ్యాయుల నిరంతర శిక్షణ, తల్లిదండ్రుల సహకారం కలిసి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని పేర్కొన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులు మరియు నమూనాలను రూపొందించి వాటి పనితీరును వివరించారు. డిఎన్ఏ నిర్మాణం, జీర్ణ వ్యవస్థ పని విధానం, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి, వర్షపు నీటి సంరక్షణ విధానం వంటి అంశాలతో పాటు



వ్యవసాయ రంగంలో ప్రకృతి విపత్తులను ముందుగానే గుర్తించే సెన్సార్ నమూనాను ప్రదర్శించారు. ఆధునిక సమాజంలో రోబోటిక్స్ అవసరం, సాంకేతికత వినియోగం, కలుషిత నీటిని శుద్ధి చేసి వినియోగించే విధానాలను కూడా విద్యార్థులు సమగ్రంగా వివరించారు. విజయరత్న పాఠశాల విద్యార్థుల ఈ విజయాలు విద్యా మరియు వైజ్ఞానిక రంగాలలో సంస్థ ప్రతిష్టను మరింత పెంచాయి. పాఠశాల యాజమాన్యం మెడల్స్ సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లో వేచిన ఉదయం...

**ఎదురుచూసిన కళ్ళు.. ఎట్టకేలకు అందిన ఇళ్లు..**
**లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ**
**మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**డబల్ బెడ్ రూమ్ లు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**తొలి విడతలో 1200 ఇండ్ల పట్టాలను అందజేస్తాం..**
**ఆనందంలో షాద్ నగర్ లబ్ధిదారులు..**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 28(విజన్ ఆంధ్ర): ఎదురుచూసిన స్వప్నం ఎట్టకేలకు సాకారమైంది.. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన లబ్ధిదారుల చేతికి అందింది..షాద్ నగర్ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఎన్నాళ్లో వేచిన ఉదయం ఈనాడే ఎదురైంది. మార్చి మొదటి వారంలో పట్టాలు అందజేస్తామని, లబ్ధిదారులను గృహప్రవేశం చేయిస్తానని ఇటీవలే మీడియా ముందు మాట ఇచ్చిన ఎమ్మెల్యే మార్చి నెల ప్రారంభానికి ఒకరోజు ముందే ఇళ్ల పట్టాలను లాంఛనంగా అందజేశారు. తొలివిడతగా లబ్ధిదారులకు 1,200 ఇళ్లను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. పట్టణంలోని 28 వార్డుల నుంచి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అన్ని వార్డులలో ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా కొంతమందికి లాంఛనంగా ఇళ్ల పట్టాలు ఇప్పించారు. మున్సిపాలిటీ చైర్మన్ అగ్గునూరు బస్వం, వైస్ చైర్మన్ అందే మోహన్, ఆర్డీవో సరిత, తహసిల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డిలతో పాటు అన్ని వార్డులకు చెందిన కౌన్సిలర్ల సమక్షంలో ఈ ఇళ్ల పట్టాలను అందించారు. ఇళ్లలో అన్ని సదుపాయాలు కల్పించామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులు గృహప్రవేశం చేయవచ్చని వెల్లడించారు. ఎక్కడ మంజూరైన వెళ్లాలని, ఒకవేళ అర్హులు ఎవరికైనా ఇల్లు రాకపోతే వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పెద్ద ఎత్తున లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. కౌన్సిలర్లు సర్వర్ పాషా, నడికూడ శ్రావణి, వోగ్గు జయలక్ష్మి, పెంటయ్య, రాజు నాయక్, స్థానిక నాయకులు అగనూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, సుజీవన్, దంగు శ్రీనివాస్, అగ్గనూరు నందు, ఇబ్రాహీం, జమాల్పూర్ చందు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సదుపాయాల కోసమే జాప్యం..
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయినప్పటికీ అక్కడ పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించే ఉద్దేశంతోనే లబ్ధిదారులకు ఇళ్లను అందించే విషయంలో జాప్యం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పటికప్పుడు ఇల్లు అందజేయకపోవడం, మా ప్రభుత్వ హయాంలో కూడా సదుపాయాలకు నిధులు సేకరించే క్రమంలో జాపకం జరగడం వల్ల ఇళ్ల తలుపులు ఊడిపోయి, కిటికీల అద్దాలు పగిలిపోయి ఇబ్బందులు ఏర్పడ్డాయి అన్నారు. అదేవిధంగా అక్కడ కాలువలు ఏర్పాటు, విద్యుత్ ఏర్పాటు, తాగునీటి సదుపాయం వంటివి కూడా కల్పించవలసిన అవసరం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఎనిమిది కోట్ల నిధులతో వాటన్నింటిని పూర్తి చేయడం జరిగిందని స్పష్టం చేశారు. కౌన్సిలర్లు పార్టీలకు అతీతంగా దగ్గర ఉండి లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. అక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువెళ్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గృహాలు అందించే విషయంలో పారదర్శకంగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు. ప్రస్తుతం 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇంకా అర్హులకు ఇవ్వాల్సి ఉందని, ఇందిరమ్మ ఇల్లు అందని వారికి వాటిని అందించే ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు..

## మూఢనమ్మకాలకు దూరంగా వుండి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి



జన్నారం, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) :మూఢనమ్మ కాలకు ధూరంగా వుండి శాస్త్రీయ దృక్పథంతో ఆలో చించాలని జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామ ఎంపియుపిఎస్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రాజు, ఉపాధ్యాయ బృందం అన్నారు. శనివారం రోజున పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ పట్ల ప్రత్యేక అవ గాహన కల్పించడంతోపాటు సివి. రామన్ కనిపెట్టి న రామన్ ఎఫెక్ట్ గురించి నిత్యజీవితంలో సైన్స్ ప్రా ముఖ్యత గురించి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మూఢనమ్మ కాలకు దూరంగా ఉండి, శాస్త్రీయ దృక్పథంతో ఆలో చించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం మేము శాస్త్రీయంగా ఆలోచిస్తాం, కొత్త విష యాలను కనుగొని దేశ గౌరవాన్ని నిలబెడతామని విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, కె. రామ్ రెడ్డి, టి. బీనా అంగన్వాడి సూపర్వైజర్ దీపా వాహిని, అం గన్వాడీ టీచర్లు జాడి సంజీవరాణి, గంజాయిల జమున విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో నేషనల్ సైన్స్ డే



బెల్లంపల్లి, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర ): పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో శనివారం ఫిబ్రవరి 28న బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల కళాశాలలో మహనీయుల విగ్రహాల సమక్షంలో నేషనల్ సైన్స్ డే (జాతీయ విజ్ఞాన దినోత్సవం)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే , పెరియార్ ఈవి రామాసామి , బిఆర్ . అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేదిక అధ్యక్షులు గొడిసెల శ్రీహరి మాట్లాడుతూ, "ప్రపంచంలోని ఇతర దేశాలు శాస్త్ర సాంకేతిక రంగంలో దినదినాభివృద్ధి సాధిస్తున్నప్పటికీ, మన దేశంలో మాత్రం కొంతమంది మూఢనమ్మకాల కారణంగా వెనుకబడుతున్నారు. చదువు లేని వారికంటే చదువుకున్న వారిలోనే మూఢనమ్మకాలు పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం విద్యాలయాల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో లోపం" అని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశీలన, విశ్లేషణాత్మక దృష్టిని పెంచే విధంగా బోధన చేయాలని సూచించారు. మన నిత్యజీవితంలో అనుభవించేది సైన్సే అయినప్పటికీ, దానిని గుర్తించకపోవడమే సమస్య. సైన్సు నేర్చుకోవడం కష్టమని భావించినా, దాని అనువర్తనాల వల్లనే మనం సౌకర్యవంతమైన జీవితం గడుపుతున్నాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగ ప్రశాంత్ (ప్రధాన కార్యదర్శి), డా. శ్రీధర్ (కోశాధికారి), గొడిసెల సామి (వర్కింగ్ ప్రెసిడెంట్), దుబాసి రవి (ఉపాధ్యక్షులు), గొడిసెల చంద్రమౌళి (కార్యదర్శి), ఉండ్రాల రవి (సంయుక్త కార్యదర్శి), జంజర్ల రవిరాజ్ (ప్రచార కార్యదర్శి), అక్కు కృష్ణ (కార్యదర్శి), రసకొండ ప్రసాద్ (ప్రచార కార్యదర్శి), రసకొండ మంజుల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**సంత్ సేవా లాల్ ఆశయాలు మార్గదర్శకం**
**ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్**



జనగామ, ఫిబ్రవరి28(విజన్ ఆంధ్ర):సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు భక్తి, ఆధ్యాత్మిక శ్రద్ధలతో ఘనంగా జరుపుకోబడ్డాయి. ఈ కార్యక్రమం జనగామ పట్టణంలో ప్రత్యేకంగా జరిగింది. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ వ్యవహరించగా, సభకు అజ్మీరా స్వామి నాయక్ అధ్యక్షత వహించారు.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ అలాగే ఆర్డీవో గోపీరామ్ పాల్గొని, సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు టీపీసీసీ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ 287 సంవత్సరాల క్రితం ఎలాంటి చదువు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి లేని సమయంలో సంత్ సేవా లాల్ సంచార జాతులుగా జీవించిన బంజారాలు స్థిర నివాసం ఏర్పరచుకొని, శాఖాహారం అలవాటు చేసుకుని, మద్యపానంను దూరంగా ఉంచి, వ్యవసాయాన్ని ఆధారంగా జీవించాల్సిన అవసరం ఉంది అని,జాతి ఐక్యతే అభివృద్ధికి మూలమని ఆయన బోధించారు.తెలంగాణ ఉద్యమంలో ముందుగా నిలిచిన బంజారా సమాజం, నేటి పరిస్థితుల్లో తమ జాతి ప్రయోజనాల కోసం మరింత ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా ఉన్న బంజారా ప్రజలు తమ భాష, సంప్రదాయ వేషధారణను పరిరక్షించుకోవాలని సూచించారు.జాతి ఐక్యంతో ఎలాంటి లక్ష్యాలు అయిన సాధ్యమని అన్నారు. జనగామలో బంజారా భవన్ నిర్మాణం, ఠాణు నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలిపారు.యువత సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, సామాజిక ఐక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు.సభాధ్యక్షులు స్వామి నాయక్, ప్రభుత్వాలు బంజారాలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, వారి సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.నెహ్రూ పార్క్ నుండి జూబ్లీ ఫంక్షన్ హాల్ వరకు సంప్రదాయ నృత్యాలు, వస్త్రధారణతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జూబ్లీ ఫంక్షన్ హాల్లో భోగ్ బండారం కార్యక్రమం జరిగింది.నూతన మున్సిపల్ చైర్మెన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ దంపతులను సన్మానం చేశారు. పట్టణంలో బంజారాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.మూడు నియోజకవర్గాల పరిధిలోని దాదాపు 100 మంది బంజారా సర్పంచ్‌లను డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరామ్,జనగామ ఎమ్మార్వో,నాయకులు గాంధీ నాయక్,మూడ్ లక్ష్మణ్ నాయక్, మూడావత్ సంపత్ నాయక్, బిక్షపతి నాయక్, సుమన్ నాయక్, వాంకుడోతు అనిత, కొర్ర రాజేంద్ర నాయక్, భూక్య జూమ్లాల్ నాయక్, భూక్య జయరాం నాయక్, కోటి ,ధారావత్ రాజు నాయక్, బానోత్ వెంకటేష్,కమిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, సర్పంచ్‌లు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఖమ్మం లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ



ఖమ్మం ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)మోడీ పాలనలో దేశానికి ప్రమాదం ఏర్పడిందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రమాదం ఏర్పడింది అని తెలిపారు. మహిళలు, దళితులు, మైనార్టీల పరిస్థితి ప్రమాదకర స్థితికి చేరిందన్నారు. దేశం ఇన్ని ప్రమాదాల మధ్య నలుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజల మధ్యన పనిచేస్తూ... ప్రజలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పని చేసే వారే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అటువంటి వారిలో ఒకరు యర్రా శ్రీకాంత్ అని చెప్పారు. శ్రీకాంత్ స్ఫూర్తితో ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభకు రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దివాళా తీయిస్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి... దిగుమతి సుంకం లేకుండా అమెరికా నుంచి వివిధ పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో రీచార్జ్ చేయకపోతే కరెంటు కట్ అవుతుందని హెచ్చరించారు. **ప్రజా జీవనంలో అన్ని పార్శ్వాలను కమ్యూనిస్టులు స్పృశించాలి..**కమ్యూనిస్టులపై నమ్మకం కుదరాలంటే ప్రజా జీవనంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని రాఘవులు సూచించారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ ప్రజల మనస్సులో చిరస్థాయిగా... మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. బూర్జువా పార్టీలు రకరకాల రూపాల్లో ప్రజలను ఆకర్షిస్తాయని, కులమత భావాలను రెచ్చగొట్టడమే కాకుండా... అవసరమైతే మోడీ లాగా దౌర్జన్యాలకు దిగైనా ప్రజలను తమ మార్గంలోకి తెచ్చుకుంటాయని చెప్పారు. కమ్యూనిస్టులు ప్రజల్లో ఉండి ఇటువంటి వాటిని తిప్పి కొట్టాలని, ప్రజా మార్గం పట్టాలని పిలుపునిచ్చారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.

## భూ భారతి స్కామ్ పై సిట్ విచారణ చేయాలి

**-మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**



జనగామ, ఫిబ్రవరి28(విజన్ ఆంధ్ర):భూ భారతి స్కామ్ పై సిట్ విచారణ చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారంజనగామ జిల్లా భారాస పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ భూభారతి కుంభకోణంలో రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణ చేపట్టాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. భూభారతి కుంభకోణంలో కేవలం ఆపరేటర్లపై కేసులను నమోదు చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి భూభారతి అవకతవకలపై సెట్ విచారణ చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భూభారతి పేరుతో కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సాదా బైనామా క్రమబద్ధీకరణలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నాగార్జునసాగర్ శ్రీశైలం తెలంగాణ నీటి వాటా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడంతో నీరంతా ఏపీ తరలించకపోతుందని హరీష్ రావు పేర్కొన్నారు. జనగామ జిల్లా మేడ్చల్ జిల్లా యాదాద్రి జిల్లాలో భూభారతి స్కామ్ ను విలేకరులు మాత్రమే బయట పెట్టింది కానీ రెవెన్యూ మంత్రి పొంగులేటి ఎంత స్కామ్ జరిగిందో ఎందుకు బయట పెట్టడం లేదు అని ఆయన మండిపడ్డారు. మూడు జిల్లాల్లోనే ఇంత స్కాం జరిగితే రాష్ట్ర మొత్తం ఎంత జరిగిందో దీని వెనుక ఎవరెవరు ఉన్నారో తెలపాలని అన్నారు.పేలని బాంబుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిషేధిత భూముల జాబితా ఒక కోటి ఎకరాలకు చేరిందని ఇది ఆన్లైన్లో పెట్టడం లేదు అన్నారు. రాష్ట్రంలో విలువైన నిషేధిత భూముల జాబితాలో పెట్టి అనేక స్కాములు చేస్తున్నారన్నారు. 35 మండలాల్లో ఈ భూభారతి స్కాం జరిగిందని, భారాస నాయకులపై సిట్లు, సిఐడి లు వేస్తారు కానీ భూభారతిలో వేయడం లేదు అని 35 మందిపై కేసు పెట్టి కేసును నీరు గార్చారు అన్నారు. భూభారతి పోర్టల్ రేట్ చేసే అవకాశం ఒక ఆర్డిఓ కు ఎమ్మార్వో కు మాత్రమే ఉంది కానీ ఈ ఆపరేటర్ ఎలా చేస్తాడు అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండి పడితే ముఖ్యమంత్రి ఎందుకు రివ్యూ చేయలేదు అని పొంగులేటి అంటే ముఖ్యమంత్రికి భయమా అన్నారు. అందాల పోటీలు, ఫ్యూచర్ సిటీలో వేల కోట్లు ఉంటాయి కానీ రైతుబంధు ఇవ్వకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. 8,92,000 మంది సాధబైనమకు అప్లై చేస్తే ఒక్కరికి కూడా చేయలేదు అని, ఎల్ ఆర్ ఎస్ ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు అని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎస్సీ ఎస్టీలకు ఒక లక్ష ఎకరాల భూములు లాక్కున్నారన్నారు. పేలని బాంబుల మంత్రి ఎన్ ఐ సి సాఫ్ట్వేర్ అవకతవకలు ఎలా జరిగాయి అని, ఎందుకు అవినీతి జరుగుతుందన్నారు. పాసుబుక్కులకు 300 వసూలు చేస్తూ ఒక్కరికి పాస్ పుస్తకాలు ఇవ్వడం లేదన్నారు. భూభారతి ఎందుకు ఫెయిల్ అయిందని 48 మందిపై కేసులు పెట్టి 15 మందిని ఎందుకు అరెస్టు చేశారన్నారు. ప్రతిపక్షాలపై పగబట్టుడు, పేదల ఇల్లు కులా కొట్టుడు తప్ప ప్రభుత్వానికి మంచి చేసుడు మాత్రం తెలియదని ఆయన అన్నారు. మన నీళ్లను మనకు ఇవ్వడంలో నీళ్ల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని అన్నారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ కు నీళ్లు తరలించడం ఆపకపోతే హైదరాబాదుకు నీటి సమస్య వస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామా మల్లేశం, ఎర్రోళ్ల శ్రీనివాస్, గద్దల నర్సింగరావ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి, రైతు సమితి అధ్యక్షులు ఇర్రి రమణ రెడ్డి, జనగామ కౌన్సిలర్లు, చేర్యాల మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో కాంగ్రెస్ సర్కార్ రాక్షస క్రీడ

**ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్**



ఖమ్మం, ఫిబ్రవరి 28.( విజన్ ఆంధ్ర)ఖమ్మం జిల్లా నడిబొడ్డున ఉన్న వెలుగుమట్ల ప్రాంతంలో నిరుపేదల ఆవాసాలను అత్యంత కిరాతకంగా నేలమట్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకుడు, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి వెలుగుమట్లలోని భూదాన్ బాధితులను పరామర్శించి వారికి కొండంత అండగా నిలిచారు. ఈ సందర్భంగా బాధితుల ఆక్రందనలు చూసి చలించిపోయిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ రాక్షస క్రీడను ఎండగట్టారు. పదికి తొమ్మిది స్థానాలు కట్టబెట్టిన ఖమ్మం జిల్లా ప్రజల పట్ల అధికార పక్షం అత్యంత దారుణంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి, ఆదాయ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి లాంటి ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ జిల్లాలో నిరుపేదలకు కనీస రక్షణ లేకుండా పోవడం అత్యంత శోచనీయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సురక్షితమైన పాలన అందిస్తారని ప్రజలు ఆశపడితే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్ర ప్రభుత్వం తన అసలు నైజాన్ని, అహంకారాన్ని బయటపెట్టుకుందని దుయ్యబట్టారు.రాష్ట్ర రాజధాని మహానగరంలో నదీ ప్రక్షాళన సుందరీకరణ పేరుతో ఓ ప్రత్యేక యంత్రాంగాన్ని తీసుకొచ్చి వేలాది మంది నిరుపేదల ఇళ్లను ఏ విధంగా నేలమట్టం చేశారో సరిగ్గా అదే తరహా విధ్వంసాన్ని ఇప్పుడు ఖమ్మం జిల్లాలో కూడా అమలు చేస్తున్నారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. వెలుగుమట్లలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారు కేవలం ఈ ప్రాంతానికి చెందిన వారు మాత్రమే కాదని ఉపాధి కోసం శ్రీకాకుళం, విజయనగరం, కర్నూలు, కడప, నల్గొండ, భూపాలపల్లి లాంటి సుదూర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారని ఆయన గుర్తుచేశారు. సొంత ఊళ్లలో బతుకుదెరువు లేక కన్నవారిని వదిలేసి నగరానికి వలస వచ్చిన ఈ అభాగ్యులు పండ్లు అమ్ముకుంటూ ఇళ్లలో పాచిపనులు చేసుకుంటూ ప్రయాణ సాధనాలు నడుపుకుంటూ పొట్టపోసుకుంటున్న అత్యంత నిరుపేదలని ఆయన వివరించారు. నెలకు వేల రూపాయలు అద్దె చెల్లించే స్థోమత లేక ఊరి బయట ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. భూదానోద్యమ పితామహుడు మహానుభావుడు వినోబా భావే పేదల కోసం దానం చేసిన సర్వే సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది లోని అరవై రెండు ఎకరాల ఏడు గుంటల భూమిలో పేదలు నివసిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అందులో ముప్పై ఒక ఎకరాలు పేదల అధీనంలో ఉండగా మిగతా ముప్పై ఒక ఎకరాలను బడాబాబులు ఆక్రమించుకున్నారని ఆ ఆక్రమణలను తొలగించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ఆయన సవాల్ విసిరారు.ఉన్నత చదువులు చదువుకున్న అధికారులు పాలకుల చేతిలో కీలుబొమ్మలుగా మారి కనీస మానవత్వం లేకుండా వ్యవహరించడం దారుణమని ఈటల రాజేందర్ విమర్శించారు. ఏ న్యాయస్థానం ఆదేశాలు లేకుండానే తెల్లవారుజామున నాలుగు గంటలకే సుమారు నాలుగు వేల మంది రక్షక భటులతో వెళ్లి నిరుపేదల గుడిసెలను భారీ యంత్రాలతో నేలమట్టం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు



జన్నారం, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) : జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.జన్నారం మండల పరిధిలోని పొనకల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా పోనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమా న్ని ప్రారంభించారు. విద్యార్థులు స్వయంగా తయా రుచేసిన ప్రాజెక్టులను ఆమె పరిశీలించి చిన్నారులను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడు తూ విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ ప ర్సన్ మూల రేణుక, ప్రధానోపాధ్యాయులు రాజే శం, ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, బి వనిత, కే సుజా త, సమ్రీన్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహోన్నత దైవం సేవాలాల్

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**అరుదైన దైవం.. ఆధ్యాత్మిక అద్భుతం..**
**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**
**వైభవంగా సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన..**
**హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రముఖులు..**
**పరిహార దేవతల విగ్రహాలు సైతం ప్రతిష్టాపన..**
**గిరిజన సోదరులతో కలిసి నృత్యాలు**
**చేసిన ఎమ్మెల్యే శంకర్**
**షాద్ నగర్ లో గిరిజన సోదరుల భారీ ర్యాలీ**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 28(విజన్ ఆంధ్ర): తన సేవలతో.. తన అడుగులతో గిరిజన హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిన అరుదైన దైవం, ఆధ్యాత్మిక వైభవం సేవాలాల్ మహారాజ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" కొనియాడారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన, పరివార దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శనివారం గిరిజన సోదరులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకొని ఉదయం 8 గంటలకు ప్రాతః కాల పూజలు, మహాత్మా వనము, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, పూర్ణకుంభ నివేదన, వేద ఆశీర్వచనము తదితర కార్యక్రమాలు జరిగాయి. గిరిజన నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. అదేవిధంగా ఎమ్మెల్యేతో పాటు భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు హాజరు కావడంతో, మరోవైపు భక్తుల సందడి కూడా కనిపించడంతో అత్యంత శోభాయమానంగా కార్యక్రమం జరిగింది.

సేవాలాల్ సేవలు మరువలేని.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

గిరిజన జాతిని రక్షించేందుకు, వారికి సేవలు అందించేందుకు, చైతన్యం తీసుకువచ్చేందుకు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి అనిర్వచనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అందుకే ఆయన గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్నాడని ప్రశంసించారు. అలాంటి మహనీయుడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా వెల్లడించారు. గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, వారికి సంబంధించిన ఏ కార్యక్రమాలైనా విజయవంతంగా పూర్తి కావడానికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులతో కలిసి ఆయన నృత్యం చేయడం విశేషం.

సమాజ హితుడు సేవాలాల్ – మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

తన బోధనల ద్వారా బంజారాలను సన్మార్గంలో నడిపించేందుకు విశేష కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కొనియాడారు. ప్రజా శ్రేయస్సు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. ప్ర జలంతా ఐక్యంగా ఉండాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు స్థానిక చౌరస్తాలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆటపాటలతో గిరిజన ప్రత్యేక నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగనూర్ బసవేశ్వర్, అందె మోహన్, గిరిజన నేత దాస్ రామ్ నాయక్, సిపిఎం నేత రాజు, సిపిఐ శీను నాయక్, మిట్టు నాయక్, ఏసీపి రాములు నాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, గోపాల్ నాయక్, మంగు నాయక్, రమావత్ రాజు, ఈశ్వర్ నాయక్, శ్రీను నాయక్, రఘునాయక్, బుజ్జిబాబు నాయక్, పవన్ చౌహాన్, బాబు నాయక్ బాలు నాయక్ నారాయణ కిషన్ నాయక్ ఎడి రాంసింగ్, కౌన్సిలర్ రాజు నాయక్, జివిఎస్ శీను నాయక్ ఆయా గిరిజన సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



సూర్యాపేట ఫిబ్రవరి 28:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భం గా పిఎం గా ఫహీం పాషా, ముఖ్యమంత్రిగా బి సంపత్, డిప్యూటీ సీఎం గా బి జాన్, ఎమ్మెల్యేగా బి శివ చరణ్, గవర్నర్ గా చరణ్యశ్రీ, కలెక్టర్గా దాక్షాయని,డీఈవోగా లాస్య, డి అశ్విని, ఎంఈఓ గా దివ్య, మున్సిపల్ చైర్పర్సన్ గా డి సింధు, ఐపీఎస్ గా డి సిద్ధార్థ, ప్రిన్సిపాల్ గా ప్రణవి, ఇన్చార్జిగా జే సింధు, మరో 30 మంది ఉపా ధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పా టు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం పులుసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. అనంత రం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిలతైల అభిషేక పూజలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 28శ్రీ విశ్వవసు సంవత్సరం ఫాల్గుణ మాసం శుక్ల పక్షం ద్వాదశి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారనిఆయనఅన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రీత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్టి. సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన వరంగల్ జిల్లా వైద్య అధికారి సాంబశివరావు




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల అనుసార ప్రకారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ , మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్( బాలికల) నర్సంపేటలో నేడు స్ఫూర్తి కార్యక్రమం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించి ఈ విధముగా మాట్లాడినారు. ముందుగా డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూపాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి భారత పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపినారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపినారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గౌరవంగా జరుపుకుంటున్నా అందరికీ అభినందనలు తెలిపినారు శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధిని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వివరించినారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ప్రభావితమైన వ్యక్తుల నుండి ఇతిహాసాల నుండి స్ఫూర్తి పొంది వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని తెలిపినారు. ఈ వయసులో లక్ష్యాలను నిర్దేశించుకుని వారి కుటుంబ ,దేశ బాధ్యతలలో పాల్పంచుకోవాలని కోరినారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలికానీ,మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తేలుసుకోవాలని కోరినారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. కార్యక్రమానంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వచ్చిన గౌరవ అతిథులకు ధన్యవాదములు తెలిపినారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాల, ఉపాధ్యాయులు , సిసి నాగరాజు , విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికి గర్వకారణంగా నిలిచిన భౌతిక శాస్త్రవేత్త సివి రామన్



సూర్యాపేట ఫిబ్రవరి 28:(విజన్ ఆంధ్ర)దేశానికి గర్వకారణంగా నిలిచిన భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ ఎల్ ఎస్ స్కాలర్ స్కూల్లో ప్రిన్సిపాల్ చికూరి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా తో కలిసి సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సైన్స్ అంశాలపై దృష్టి ఉంచి పరిశోధనలో రాణించాలన్నారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. శాస్త్ర, సాంకేతికతలో దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన సీవీ.రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, నాయిని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయ శ్రీ, కరుణాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ సి.వి.రామన్ ఎక్సలెన్స్ అవార్డు-26 అందుకున్న ప్రొ.డి.కరుణాసాగర్




హైదరాబాద్, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) : విజ్ఞానమే నా మతం, జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఘని సర్ సి.వి.రామన్ అని, ఓయూ మాజీ రిజిస్టర్, భౌతిక శాస్త్ర సీనియర్ ప్రొ.వై.సీ.వేణుధర్ అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో శనివారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి, ఓయూ మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశమని అన్నారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రం నుంచి భౌతిక శాస్త్రంలో ఒక్కరికి ఇచ్చే సర్ సి.వి.రామన్ ఎక్సలెంట్ అవార్డు-26ను గత 35 ఏళ్లుగా భౌతిక శాస్త్ర రంగంలో అపారమైన సేవలు అందించి ఎన్నో ప్రశంసలను అందుకుని యూనివర్సిటీలో సీనియర్ ఫిజిక్స్ ప్రొఫెసర్ గా, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ప్రిన్సిపాల్ గా సేవలందిస్తున్న ప్రొ.డి.కరుణాసాగర్ కు అందజేశామని తెలిపారు. తెలంగాణ జోనల్ కో-ఆర్డినేటర్ ఆఫ్ సైన్స్ ప్రొ.బి.ఎన్.రెడ్డి, కేయూ మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.ఆర్.సాయన్న, ఓయూ మాజీ ఫిజిక్స్ అధిపతి ప్రొ.జె.శివకుమార్, ప్రొ.పి.రమ, ఓయూ అడ్మిషన్స్ జాయిన్ డైరెక్టర్ డా.మహమ్మద్ అలీ, హైకోర్టు న్యాయవాది మహమ్మద్ అక్తర్ షరీఫ్, ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొ.డా.సాధన తదితరులు పాల్గొని ప్రొ.కరుణాసాగర్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. టీసీసీ కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య పాల్గొని ప్రసంగించారు.

## సాదాబైనామా ద్వారా పాసు పుస్తకాలు ఇవ్వాలి



కల్లూరు,ఫిబ్రవరి28(విజన్ ఆంధ్ర)మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో 12/11/2020 కు ముందు సాదాబైనామ కోసం దరఖాస్తు చేసుకున్న చిన్న,సన్న కారు రైతుల వ్యవసాయ భూములను సాదాబైనామా ద్వారా పాసు పుస్తకాలు అందించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర రెవిన్యూ మంత్రి దృష్టి కి చేరి సమస్య కి పరిస్కారం చూపాలని మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కు వినతి పత్రం అందించారు. 2020 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోని ధరణి వల్ల చిన్న,సన్నకారు రైతుల వ్యవసాయ భూములను సాదాబైనమా ద్వారా పాస్ పుస్తకాలు చేయుటకు వీలు పడలేదు,కావున ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి ని రద్దుచేసి కొత్తగా భూభారతి చట్టం తీసుకొచ్చి అందులో వరకు సాదాబైనమా కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సాదాబైనామా ద్వారా పాస్ పుస్తకాలు చేయమని ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసి సాదాబైనామా మీద హైకోర్టులో ఉన్నటువంటి స్టే ని ఎత్తివేయించడం జరిగింది. స్టే ఎత్తేయించినందుకు సంతోషకరం కానీ అప్పటి 2020 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో సాదాబైనామా ద్వారా పాసు పుస్తకాలు చేయుటకు వీలు లేదు అని ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి కెసిఆర్ ఉత్తర్వుల ప్రకారం 12 కు ముందు కల్లూరు మున్సిపాలిటీ కాదు కానీ కల్లూరు ఇప్పుడు కొత్తగా మున్సిపాలిటీ అయినందున అప్పటి ఉత్తర్వుల ప్రకారం సాదాబైనామా ద్వారా పాస్ పుస్తకాలు చేయుటకు వీలు కాదు అని ఎమ్మార్వో అంటున్నారు. కావున కల్లూరు 12 ముందు మున్సిపాలిటీ కాదు కనుక మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో 12/11/2020 కు ముందు సాదాబైనామ కోసం దరఖాస్తు చేసుకున్న చిన్న,సన్న కారు రైతుల వ్యవసాయ భూములను సాదాబైనామా ద్వారా పాసు పుస్తకాలు ఉత్తర్వులు జారీ చెయ్యాలని మున్సిపల్ పరిధిలో రైతులు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి,బొల్లం ఉపేందర్,బొడ్డు తిరుపతిరావు,బొల్లం శంకర్,ఇజ్జ గాని సత్యనారాయణ,ముత్యాల శ్రీను,ఇజ్జ గాని తిరుపతిరావు,ఇజ్జగాని సాయిరాం,బొల్లం శివ,బొల్లం రాకేష్,తోట సుబ్బారావు, యాసా శ్రీకాంత్,మున్సిపల్ రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైన్స్ మానవ ప్రగతికి మూలం

ఖమ్మం, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) సైన్స్ మానవ ప్రగతికి మూలమని, శాస్త్రీయమైన ఆలోచనల సమాహారమని ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ ప్రొఫెసర్ పి.జలపతి అన్నారు. శనివారంనాడు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల కెమిస్ట్రీ విభాగం ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన హేండ్స్ఆన్ క్రోమోటోగ్రఫి అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు రాష్ట్రస్థాయి వర్క్ షాప్ లో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. సైన్స్ అజ్ఞానమనే చీకటి ని తొలగించి జ్ఞానమనే వెలుగునిస్తుందని తెలిపారు. అనేక సాంకేతికలు చుట్టు ముట్టినసందర్భంలో మనమున్నామని అన్నారు. రసాయనశాస్త్రంలో క్రొమటోగ్రఫీ వలన బహళ ఉపయోగాల గురించి విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆహార పదార్థాలనలలోని రంగులను , రక్తంలో విషపదార్థాలను గుర్తించడం, ప్రయోగశాలల్లో మిశ్రమాలను వేరు చేయడం, ఫార్మాస్యూటికల్ రంగంలో ఫార్ములాలవరకు క్రొమోటోగ్రఫి ఉపయుక్తమని తెలిపారు. ప్రిన్సిపాల్ జాకిరుల్లా మాట్లాడుతూ ప్రస్తుతం సైన్స్ సాంకేతికతల యుగం నడుస్తున్నదని, డిగ్రీ స్థాయి నుంచే పరిశోధనాత్మక దృష్టితో విద్యార్థులు ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి,డా.సి.హెచ్ . శ్రీనివాస్ , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి, కెమిస్ట్రీ విభాగాధిపతి,వర్క్ షాప్ కన్వీనర్ డా.జి.వీరన్న , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.చందాసుధాకర్ , విభాగ అధ్యాపకులు డా.మౌలానాకరీం, సలీంపాషా,డా.ఉదయలక్ష్మి,పి.రామచందరరావు,డా.సుజిత్ రెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. చివరగా సర్టిఫికెట్లను అందజేశారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీ

ఖమ్మం, ఫిబ్రవరి, 28 ( విజన్ ఆంధ్ర)ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల రెవిన్యూ గ్రామంలో భూధాన్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసె వాసులకు బీఆర్ఎస్ పార్టీ ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రతి రోజు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పునరావాస కేంద్రాలైన అంబేద్కర్ భవన్, టిటిడిసి కేంద్రాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో శనివారం బాధితులకు అందజేశారు. ప్రభుత్వం తమ గుడిసెలు తొలగించి, పునరావాస కేంద్రాలకు తరలించి తమకు మంచినీళ్లు భోజనాలు కూడా అందించడం లేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బాధితులే స్వయంగా మెసేజ్ లు పంపిస్తున్నారు. కేటీఆర్ ఆదేశం మేరకు ఎంపీ రవిచంద్ర ముందుకు వచ్చి తన సిబ్బంది, బీఆర్ఎస్ నగర పార్టీ ద్వారా వెలుగుమట్ల బాధితులకు భోజనాలు దగ్గరుండి వడ్డించారు. గూడు చెదిరి, దిక్కుతోచని పక్షుల్లా మిగిలి మిగిలిపోయిన తమకు కడుపునిండా భోజనం పెడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి, ఎంపీ రవిచంద్ర కు వెలుగు మెట్ల బాధితులు చేతులెత్తి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజులుగా కాలకృత్యాలు తీర్చుకోడానికి నీళ్లు కూడా లేవని చెప్పడంతో బీఆర్ఎస్ నాయకులు ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటిని కూడా



సమకూర్చారు. ప్రభుత్వం వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు సయ్యద్ ఇస్మాయిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్,బీఆర్టియు నాయకులు ఎస్కే పాషా, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా, వద్దిరాజు అభిమానులు నాన్నబల హరీష్, జగదీష్, ఎండి షారు, రాజేష్, ప్రశాంత్, గణ తదితరులు పాల్గొన్నారు.

## 50వ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి


### చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ డివిజన్ కు కేటాయించిన, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు


కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ నగరపాలక సంస్థలో 50వ డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చి, ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. చెత్త సేకరణ నిమిత్తం 50 డివిజన్ కు నూతన నూతన ట్రాక్టర్ కేటాయించిన సందర్భంగా శనివారం వాహనాన్ని బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించి మాట్లాడారు. డివిజన్లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ కేటాయించిన కరీంనగర్ నగరకు పాలక సంస్థ మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా డివిజన్లో పారిశుధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరిగేలా చేస్తామన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలను ఆయన ఈ సందర్భంగా కోరారు. రోడ్లపైన చెత్తాచెదారాన్ని వేయవద్దని, మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి చెత్తను అందజేయాలని సూచించారు. డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ప్రజలందరికీ సహాయ సహకారాలతో, సూచనలతో డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి నిరంతర కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.


# ఎల్ఎస్‌సీఎస్‌లో రూ.8.16 లక్షల దుర్వినియోగం

## డ్రాయింగ్ అధికారుల బాధ్యతపై ప్రశ్నలు

కల్లూరు, ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర)సర్కులర్ లు అమలు సీఈవో బాధ్యతే,రికవరీ మాత్రం చైర్మన్ పైనేనా...? ధాన్యం కమిషన్ అవకతవకలపై సంఘంలో తీవ్ర చర్చ మొదలైంది.సంఘంలో బ్యాంకు నుంచి వచ్చే ప్రతి సర్కులర్‌ను అమలు చేయాల్సిన ప్రాథమిక బాధ్యత సీఈవో పైనే ఉండగా, ధాన్యం కమిషన్‌కు సంబంధించిన అవకతవకల వ్యవహారంలో కేవలం చైర్మన్‌ను మాత్రమే బాధ్యుడిగా నిలబెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. కమిషన్ మొత్తాన్ని సీఈవో మరియు సిబ్బంది పంచుకున్నారనే ఆరోపణలు విచారణ సమయంలోనే వెలుగులోకి వచ్చాయని సమాచారం.విచారణాధికారుల ఎదుట సీఈవో కూడా పరిపాలనా ప్రక్రియలో భాగస్వామిగా ఉన్నట్లు అంగీకరించారని తెలిసింది. అయినప్పటికీ రికవరీ చర్యలు మాత్రం చైర్మన్‌పైనే కేంద్రీకరించడం సంఘ సభ్యుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.సర్కులర్ అమలు చేయాల్సింది సీఈవో అయితే, అక్రమాల బాధ్యత చైర్మన్ పైనే ఎందుకు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇది పరిపాలనా లోపమా..? లేక బాధ్యతలను తప్పించుకునే ప్రయత్నమా...? అన్నది స్పష్టత రావాల్సిన అంశమని సభ్యులు అంటున్నారునిజానిజాలు వెలికి తీయాలని, కమిషన్ పంపకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి సంబంధితులందరినీ సమానంగా బాధ్యుల్ని చేయాలని సంఘ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. పారదర్శకత లేకపోతే సంఘ ప్రతిష్ట దెబ్బతింటుందని వారు హెచ్చరిస్తున్నారు.కల్లూరు విశాల పరపతి సహకార సంఘం (ఎల్ఎస్‌సీఎస్) లో వెలుగులోకి వచ్చిన రూ.8,16,000/- ఆర్థిక అవకతవకల వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణంశెట్టి నరసింహారావు 22 నవంబర్ 2024న సొసైటీ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు విచారణకు ఆదేశించడం జరిగింది. కల్లూరు సొసైటీలో అవకతవకలు విచారణ ద్వారా వెలుగులోకి రావడంతో సహకార శాఖ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మాజీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు 8.16 లక్షలు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయింది. మాజీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు పై రికవరీ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, ఈ మొత్తాన్ని డ్రా చేసిన విధానం, ఆమోదించిన అధికారులు, అమలు చేసిన సిబ్బంది పాత్రపై కూడా విస్తృత చర్చ మొదలైంది. తెలంగాణ ప్రభుత్వం సహకార శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సహకార సంఘాల చట్టం, 1964 సెక్షన్ 52 కింద అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉషారాణి ద్వారా జరిగిన తనిఖీలో 2019-20 లో రూ.2,75,000/- మరియు 2020-21లో





రూ.5,41,000/- వరి కమిషన్ పేరుతో సిబ్బందికి చెల్లించడంలో తీవ్రమైన అక్రమాలు అదనపు చెల్లింపులు జరిగినట్లు నిర్ధారణ అయింది. ఈ చెల్లింపులు ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ జారీ చేసిన సర్క్యులర్ నిబంధనలకు వ్యతిరేకంగా జరిగినట్లు స్పష్టంగా నివేదిక వెల్లడించింది. ఈ నేపథ్యంలో సంఘం మాజీ అధ్యక్షుడు బోబోలు లక్ష్మణరావు పై బాధ్యతను నిర్ధారిస్తూ ఆయన నుంచే మొత్తం రికవరీ చేయాలని తనిఖీ అధికారులు సిఫార్ చేశారు. సహకార సంఘాల చట్టం, 1964 లోని సెక్షన్ 60 ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించామని జిల్లా సహకార అధికారి స్పష్టం చేశారు. సహకార సంఘాల నిధులు సభ్యులు సొమ్ము అని, వాటి దుర్వినియోగం ఏ పరిస్థితులను సహించమని అధికారులు హెచ్చరించారు. నోటీసు అందుకున్న మాజీ చైర్మన్ నిర్దిష్ట గడువులోగా 8.16 లక్షలు రూపాయలు మొత్తం చెల్లించకపోతే చట్టపరమైన రికవరీ చర్యలు, అవసరమైతే ఆస్తుల అటాచ్మెంట్ వంటి కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. సహకార సంఘాలలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారము తప్పనిసరి అని పేర్కొంటూ, ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై ఎలాంటి రాజీ ఉండదని సహకార శాఖ స్పష్టం చేసింది. సభ్యుల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇతరులకు గట్టి హెచ్చరిక ఇవ్వాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామంతో జిల్లా సహకార సంఘాల వ్యవహారాలపై చర్చ మొదలైంది. సభ్యులు తమ నిధుల భద్రత పై ఆందోళన వ్యక్తం చేస్తుండగా శాఖ చర్యలను స్వాగతిస్తున్నారు. సభ్యుల సొమ్ము పవిత్రమైనదని దుర్వినియోగం చేసిన ప్రతి రూపాయి వసూలు చేస్తామని సహకార శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.**డ్రా ప్రక్రియలో ఎవరి పాత్ర?:**సాధారణంగా సహకార సంఘాల్లో నిధుల డ్రాయింగ్ ప్రక్రియలో చైర్మన్ లేదా అధ్యక్షుడు ఆమోదంతో సీఈఓ లేదా కార్యదర్శి బిల్లులు సిద్ధం చేసి అకౌంటెంట్ ఎంట్రీలుబ్యాంక్ ద్వారా చెక్ క్లియరెన్స్‌అనే దశలు ఉంటాయి. ఈ నేపథ్యంలో సీఈఓకి తెలియకుండానే ఇంత పెద్ద మొత్తం డ్రా కావడం సాధ్యమేనా... అన్న ప్రశ్న సభ్యుల్లో తలెత్తుతోంది.**అధికారుల సమాచారం ప్రకారం:**చెల్లింపులకు చైర్మన్ ఆమోదం ఉన్నట్లు రికార్డుల్లో కనిపిస్తోంది. సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధమని తెలిసినా అమలు చేసిన సిబ్బంది బాధ్యతను కూడా విచారణలో భాగంగా తీసుకుంటున్నారు.తనిఖీ నివేదికలో ప్రధాన బాధ్యత మాజీ చైర్మన్‌పై నిర్ధారించినప్పటికీ, సెక్షన్ 60 కింద సర్‌చార్జ్ ప్రక్రియలో వ్యక్తిగత బాధ్యత సూత్రం వర్తించవచ్చు. అంటే నిర్ణయం తీసుకున్న అధికారి అమలు చేసిన కార్యనిర్వాహక అధికారి ఆర్థిక లావాదేవీలు నమోదు చేసిన సిబ్బందివారి పాత్ర కొంత శాతం మేరకు బాధ్యత నిర్ణయించే అవకాశం ఉంది.**సీఈఓకి తెలియకుండానే డ్రా జరిగిందా?:**సంఘ నిబంధనల ప్రకారం సీఈఓ సంతకం లేకుండా పెద్ద మొత్తాల చెల్లింపులు జరగడం సాధారణంగా సాధ్యం కాదు. కాబట్టి సీఈఓ సంతకం ఉన్నదా... బోర్డు తీర్మానం నమోదైందా... సిబ్బంది హాజరు రిజిస్టర్, కమిషన్ **లెక్కలు సక్రమమా?:**అన్న అంశాలపై కూడా అధికారులు మళ్లీ సమగ్ర పరిశీలన చేస్తున్నారు.**రికవరీ ఎలా?:**మాజీ చైర్మన్‌కు నోటీసు జారీ అయింది. నిర్దిష్ట గడువులోగా రూ.8,16,000 చెల్లించకపోతే వ్యక్తిగత ఆస్తులపై అటాచ్‌మెంట్, అవసరమైతే సివిల్ రికవరీ ప్రక్రియచేపట్టే అవకాశం ఉంది. అదే సమయంలో, సీఈఓ లేదా ఇతర సిబ్బంది పాత్ర నిర్ధారణైతే, వారి మీద కూడా సర్‌చార్జ్ ఆర్డర్లు జారీ అయ్యే అవకాశం ఉందని సమాచారం.**సభ్యుల్లో ఆందోళన:**సభ్యుల నిధులు రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని సహకార శాఖ స్పష్టం చేసింది. బాధ్యులు ఎవరైనా సరే ప్రతి రూపాయి తిరిగి వసూలు చేస్తాం అని అధికారులు హెచ్చరించారు. ఈ వ్యవహారం జిల్లా లో, కల్లూరు ప్రాంత సహకార సంఘాల్లో పారదర్శకతపై పెద్ద చర్చకు దారి తీసింది. పూర్తి బాధ్యుల వివరాలు వెలుగులోకి రావాల్సి ఉందని సభ్యులు కోరుతున్నారు.

## 50 మంది టీచర్లకు నోటీసులు జారీ చేసిన డీఈవో



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) ఖమ్మం జిల్లాలో జీతాల కోసం పనిచేస్తూ ఉద్యోగ బాధ్యతను పక్కకు పెడుతున్న ఉపాధ్యాయులపై డీఈవో చైతన్య జైని చర్యలకు ఉపక్రమిస్తున్నారు. పాఠశాలకు లేటుగా వెళుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పెంచే విధంగా డీఈవో పనిచేస్తున్నారు.ఖమ్మం జిల్లాలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన 50 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులపై డీఈవో చైతన్య జైని శుక్రవారం చర్యలు చేపట్టారు. లికారణం లేకుండా గైర్హాజరైన 24 మందికి అనుమతి లేకుండా ఓడీ పేరుతో గైర్హాజరైన 14 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.లి దెందుకూరు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడిపై ఫిర్యాదుల నేపథ్యంలో నోటీసులు జారీ చేశారు. లిఏన్కూరు ఎంపీపీ స్కూల్ హెచ్ఎంను సస్పెండ్ చేశారు.

## సేవాలాల్ బోధించిన సూత్రాలు నేటికీ ఆదర్శప్రాయం

### ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్ షాద్‌నగర్‌లో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 28(విజన్ ఆంధ్ర):ఆధ్యాత్మిక గురువు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు, విగ్రహాల ప్రతిష్టపన కార్యక్రమాలు షాద్‌నగర్ వట్టణంలోని టీచర్స్ కాలనీలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శంకర్, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు.ఎఅనంతరం చందు నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ బోధించిన సూత్రాలు నేటికీ సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడారు. బంజారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించి, వారిని చైతన్యవంతులను చేయడంలో సేవాలాల్ మహారాజ్ పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. జీవహింసకు వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా సేవాలాల్ జయంతిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా ప్రకటించారని, మా ఆరాధ్య దైవాన్ని గుర్తించి మాకు అన్నివిధాలా ప్రోత్సహం అందజేసిన ఆయనకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. పార్టీలకు అతీతంగా ఈ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఎఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు బంజారా సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ మూల విరాట్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నూతన కమిటీ ఎన్నిక



చింతకాని ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని గ్రామంలోని శ్రీ భూనీల సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ సమావేశంలో కళ్యాణ మహోత్సవ సందర్భంగా జరిగే పూజా కార్యక్రమాలు, ఉత్సవాల గురించి చర్చించారు.ఆలయ సిబ్బంది మాట్లాడుతూ,దేవాలయాన్ని అందంగా అలంకరించడం జరిగిందని తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరుతున్నారు.కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఈవో రామకోటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఆలయ ప్రధాన అర్చకులు పనిహారం శ్రీనివాసాచార్యులు, గోపి, నాగార్జున రామయ్య, చెన్నకేశవ స్వామి అధ్యక్షులు యండపల్లి శ్రీనివాసరావు, ఆలయ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పొనుకోటి రత్నాకర్.చింతకాని మత్స్యశాఖ అధ్యక్షులు జలగనబోయిన కృష్ణ. కొమ్మిని రామారావు తూము బిక్షం, బండి తిరుపతిరావు, కొదవడికంటి రాంబాబు, పెద్దగౌండ్ల వెంకటనారాయణ, పోట్లు నరసింహారావు పగిడిపల్లి నవత బండి ప్రసాద్ బండి కిషోర్ మేకన బోయిన బాబు దేశ బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ప్రగతే, విశ్వ ప్రగతికి మూలం




ఖమ్మం, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, నేడు ప్రపంచ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఊహించని ప్రగతి సాధించిందని సాధించిన ప్రగతిని అభివృద్ధి కంటే వినాశనానికే ఎక్కువగా ఉపయోగించడం దురదృష్టం అన్నారు. యుద్ధ వినాశం కోసం కాకుండా మానవ ప్రగతి వినియోగించాలని విద్యార్థులను కోరారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ మానవ సమాజానికి చేస్తున్న మేలు గురించి చక్కగా వివరించారు.సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు, సార్ సి వి రామన్, ఎ బి జె అబ్దుల్ కలాం, సుభాష్ చంద్రబోస్, మేరీ విలీయం, చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. వారి భాట లో నడిచి దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రయోగాలు ఆలోచింపజేసాయి.విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని గురించి తెలుపుతూ చేసిన నృత్యం గానం విద్యార్థులను అలరించాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, శిరీషా, సరస్వతి, ప్రసన్న, విజయలక్ష్మి, సల్మా,. జేఫిషా, అనితా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





ఖమ్మం , ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఖమ్మం నగరంలోని సహకారనగర్ లో కల బ్రెయినీ స్టార్స్ స్కూల్ సైన్స్ ఎక్స్పో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాధిక (హార్టికల్చర్ ఆఫీసర్ ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్), విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులను సందర్శించి, వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ జైనుల్ పాషా , మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. శైలజా, సునీత, నాగమణి, నీలిమ, నగీన, ప్రశాంతి, మాధవి, తల్లిదండ్రులు మరియు అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.చివరిగా పాఠశాల యాజమాన్యం, టీచర్స్ రాధిక శాలువ తో సన్మానించడం జరిగింది

## కిట్స్ వరంగల్ లో జాతీయ సైన్స్ డే సెలబ్రేషన్స్

### కిట్స్ వరంగల్‌లో జరిగిన జాతీయ సైన్స్ డే వేడుకలు సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే అంశంపై సెమినార్ నిర్వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి వెల్లడి

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)కిట్స్ వరంగల్ లో ఫిజికల్ సైన్సెస్ (పి యస్) విభాగము వారు సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్(ఐస్క్వేర్ ఆర్ ఈ), ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ కౌన్సిల్ (ఐఐసి 6.ఎ) ఈసిఈ విభాగం తో కలిసి సంయుక్తంగా జాతీయ సైన్స్ డే వేడుకల సందర్భంగా అమృతకాల్ విమర్శ్‌లో భాగంగా "స్థిరమైన భవిష్యత్తు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమం ను జాతీయ సైన్స్ డే సందర్భంగా సివిల్ సెమినార్ హాల్‌లో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) లో నిర్వహించారు అని ప్రిన్సిపాల్ తెలిపారు. దీనిని ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ సి ఎస్ ఐ ఆర్ సైంటిస్ట్-జి & ప్రొఫెసర్, ఏసిఎస్ఐఆర్ , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ( ఐఐసిటి ), ఉత్ప్రేరక మరియు ఫైన్ కెమికల్స్ విభాగం చైర్, డాక్టర్ అకుల వేణుగోపాల్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ సి ఎస్ ఐ ఆర్ సైంటిస్ట్-జి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ( ఐ ఐ సి టి ), డాక్టర్ అకుల వేణుగోపాల్ మాట్లాడుతూ, సుపరిపాలనకు సంబంధించిన సాంకేతికతలను కూడా యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్‌తో ఎనేబుల్ చేసేందుకు ఇస్రో శాటిలైట్‌లను అభివృద్ధి చేస్తోందని తెలిపారు. వనరులు పరిమితం కానీ సృజనాత్మకత అపరిమితమని హైలైట్ చేసి, స్థిరమైన అభివృద్ధికి సైన్స్ మరియు టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ ఇంధనాలు, ఉత్పత్తి & తయారీ ప్రక్రియలో ద్వి ఉత్పత్తులను తగ్గించడం, ఉత్ప్రేరకాలను ఉపయోగించడం, నానోమెటీరియల్‌లను ఉపయోగించడం ద్వారా ఉత్ప్రేరక పూతతో కూడిన వాహన అనువర్తనాలు మరియు సమాజ ప్రయోజనం కోసం గ్రీన్ పద్ధతుల వాణిజ్యీకరణ వంటి కొత్త సవాళ్లు మరియు అవకాశాలను ఎదుర్కోవడానికి తాజా పరిశోధన కార్యకలాపాలను ఆయన వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ ( హెచ్ 2) ఉత్తమ ఇంధనం. మీథేన్ పగుళ్లు మరియు సహజ వాయువు యొక్క సంస్కరణ నుండి మేము గ్రీన్ హైడ్రోజన్ ( హెచ్ 2) ఉత్పత్తిని కనుగొన్నాము. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఇంధనంగా బయోఇథనాల్ ఉత్పత్తి చేసే రెండవ అతిపెద్ద దేశం భారతదేశం. గ్రీన్ టెక్నాలజీకి తగిన ఉత్ప్రేరకాలను ఎంచుకోవడానికి కృత్రిమ మేధస్సు ( ఏ ×) సాధనాలను ఉపయోగిస్తారు.మీ గ్రహణ శక్తి ద్వారా నేర్చుకునేటప్పుడు




సంపాదించాలని మరియు కష్టపడి పనిచేయడం ద్వారా మీ ఆత్మగౌరవాన్ని సాధించాలని ఆయన విద్యార్థి సమాజానికి సూచించారు. స్థిరమైన అభివృద్ధికి సైన్స్ & టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుంది ఇటీవలి పురోగతి మరియు అనువర్తనాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి గారు అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ & కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ గారు ఫిజికల్ సైన్సెస్ విభాగం కార్యనిర్వాహక అధ్యాపక బృందంను, సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ & ఈసిఈ విభాగం తో కలిసి సంయుక్తంగా జాతీయ సైన్స్ డే ను నిర్వహించినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.సంయుక్తంగా ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి ప్రకారం, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్రీయ సాధికారతకు నాయకత్వం వహించడానికి, పరిశోధన చేయడానికి మరియు వాస్తవ ప్రపంచ అనువర్తనాలను కనుగొనడానికి ఆసక్తి కలిగి ఉంటారు. ఐ 2 ఆర్ ఇ ల్యాబ్‌లు, పేటెంట్ మరియు వ్యవస్థాపక స్టార్టప్‌ల కోసం కేంద్రంలో అందించిన సౌకర్యాలను ఉపయోగించి వినూత్న ఆలోచనలు, నమూనాలతో ముందుకు రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఐ2ఆర్ఈ ల్యాబ్‌లు, పేటెంట్ మరియు వ్యవస్థాపక స్టార్టప్‌లలో అందించిన సౌకర్యాలను ఉపయోగించి వినూత్న ఆలోచనలు, ప్రోటోటైప్‌లతో ముందుకు రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ-హెడ్, ప్రొఫెసర్ కె. రాజా నరేందర్ రెడ్డి, విద్యార్థి ప్రేక్షకులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు; విద్యార్థులు ప్రేరణ పొందాలని మరియు సరికొత్త సాంకేతిక ప్రాజెక్టులను కొనసాగించమని ప్రోత్సహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏ ×) సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థల సహాయంతో పరిష్కరించగల అనేక వాస్తవ ప్రపంచ సమస్యలను ఆయన ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్ఓడీలు, సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ-హెడ్, ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డాక్టర్ హెచ్. రమేష్ బాబు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ & పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, డాక్టర్ టి. మధుకర్ రెడ్డి, డాక్టర్ సిహెచ్. సతీష్ చంద్ర, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ. కళ్యాణ్ రావు మరియు 280 విద్యార్థి ప్రతినిధులు, అధ్యాపకులు మరియు సిబ్బంది హాజరయ్యారు.

## పన్నులు పెంచడం ప్రజలను ముంచడం ఢిల్లీకి పంచడం కాంగ్రెస్ ప్రభుత్వ నైజం

### - సిద్దిపేట బి.ఆర్.ఎస్ నాయకులు



సిద్దిపేట(విజన్ఆంధ్ర) , ఫిబ్రవరి 28 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం "పన్నులు పెంచడం ప్రజలను దంచడం ఢిల్లీకి పంచడం" అన్న విధానంతో పరిపాలన కొనసాగిస్తోందని బి.ఆర్.ఎస్ నాయకులు పాల సాయిరాం, కోల రమేష్ గౌడ్, ఇర్షాద్ హుస్సేన్ తీవ్రంగా విమర్శించారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం కాకుండా గాంధీ కుటుంబ సంక్షేమం కోసం పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీకి మళ్లిస్తోందని ఆరోపించారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 10 ద్వారా అన్ని రకాల వాహనాలపై పన్నులు పెంచి ప్రజలపై అదనపు భారం మోపుతోందన్నారు. వెంటనే ఈ వెహికిల్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ప్రజల పక్షంగా బి.ఆర్.ఎస్ పార్టీ పోరాటం చేపడుతుందని హెచ్చరించారు. షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఎలా అందుబాటులో ఉంటుందని ప్రశ్నిస్తూ,రైతులను ఇబ్బందులకు గురి చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త యాప్లను తీసుకువస్తోందని మండిపడ్డారు.అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చేంతవరకు బి.ఆర్.ఎస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు గ్యార శ్రీనివాస్, సర్పంచ్ రమేష్, చాంద్ పాషా, చింటూ, ఇమ్రాన్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ వీరేందర్






చింతకాని ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) చిన్న మండవ మున్నేరు నుంచి ఎలాంటి అనుమతులు లేకోకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని చింతకాని ఎస్ఐ వీరేందర్ హెచ్చరించారు ఆయన మాట్లాడుతూ ఇసుకను అక్రమ రవాణా చెయ్యకుండా పోలీస్ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకోకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు స్థానికులు పాల్గొన్నారు. కాగా గత ప్రభుత్వ హయాంలో నేటి ప్రజా ప్రభుత్వంలో కూడా చిన్న మండవలో యద విధిగా ఇసుక అక్రమార్కులు రెచ్చిపోతూ లక్షలాది రూపాయల ప్రజా ధనాన్ని ప్రభుత్వ సొమ్మును కొల్లగొడుతున్న రెవిన్యూ పోలీస్ మైనింగ్ పంచాయతీరాజ్ యంత్రాంగాలు అక్రమాలు అడ్డుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అక్రమార్కులు యధావిధిగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న హడావుడి తప్ప క్షేత్రస్థాయిలో అడ్డుకున్న పాపాన్ని పోలేదనేది నేటికీ ఉన్న విమర్శలు యధావిధిగా కొనసాగించటం విశేషం అయినప్పటికీ ఇప్పటికైనా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు

## నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ని కలిసిన

### జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



గద్వాల ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)జోగుళాంబ గద్వాల్ జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్పీ కలెక్టర్ ని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలతో సత్తా చాటాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటి వంద శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు. మిల్లెట్స్ తో పాటు ఇతర పౌష్టికాహారంతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ ను తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని పేర్కొన్నారు. పరీక్షల భయం లేకుండా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి విద్యార్థులు ప్రశాంతంగా చదువుకోవాలన్నారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏకాగ్రతతో చదివితే మంచి మార్కులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. పరీక్షల సమయంలో తగినంత నిద్రపోవడమే కాక పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. గత పరీక్షల్లోని ప్రశ్నాపత్రాలను పరిశీలించి పునశ్చరణ చేసుకుంటే పరీక్షలపై మంచి అవగాహన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు జహురుద్దీన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లే‘.. చెత్త తరలింపువాహనాల నిర్వహణ

## జీహెచ్ ఎంసీలోఇంత నిర్లక్ష్యమేలా ప్రమాదం జరిగితే బాధ్యులెవరు...??



మల్కాజిగిరి , ఫిబ్రవరి 28, విజన్ ఆంధ్ర: మల్కాజిగిరి పరిధిలోని గౌతమ్ నగర్ లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కొనసాగు తున్న తడి, పొడి చెత్త తరలింపు వాహనాలను మైనర్లే నిర్వహిస్తున్నారు. కాలనీలు, బస్తీలలో బాలలే తమ ఇష్టారీతిన ఈ వాహనాలు నడుపు తున్నారు. బడికి వెళ్ళే వయస్సున్న బాలల(మైనర్ల ) లను పనిలో పెట్టుకోవద్దని,వారితో పనులు చేయించవద్దని ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్నప్పటికి సాక్షాత్తు జీహెచ్ ఎంసీ పారిశుద్ధ్య విభాగంలో బాలకార్మికుల చేత పనులు చేయించడం విస్మయం కల్గిస్తోంది గౌతమ్ నగర్, మౌలాలి, నేరేడ్మెట్ లో గత కొంత కాలంగా మైనర్లే విధులు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు నోరు మెదపక పోవడం ఆశ్చర్యం కల్గిస్తోంది. వీరికి కనీసం డ్రైవింగ్ లైసెన్సు లేక పోవడం గమనార్హం. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మైనర్లు కాలనీలు, బస్తీలలో జీహెచ్ ఎంసీ వాహనాలను తిప్పుతూ ఇంటి ఇంటికి తీసుకుని వెళ్ళి చెత్తను సేకరించి, తాము సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలి స్తున్నారు. తడి పొడి చెత్త తీసుకు వెళ్లే మైనర్లు చేత తమ వయసుకు మించి పనులు చేయించడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బాల కార్మికులతో తడి పొడి చెత్త తీసుకెళ్లే పని చేయించడం, కనీసం డ్రైవింగ్ కూడా తెలియని బాలలతో ఈ పనులు చేపించడంతో స్థానికుల నుంచి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. వేగం అదుపు తప్పి, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని స్థాని కులు ప్రశ్నిస్తున్నారు. కనీస బాధ్యత లేకుండా తల్లిదండ్రులు పిల్లలతో ఇలాంటి పనులు చేపించడం, అధికారులు సిబ్బందికి తెలిసినా చూసి చూడనట్లు ఉండటం విమర్శలకు దారి తీస్తుంది. ఇకనైనా జిహెచ్ఎంసి ఉన్నతాధి కారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## మచ్చ బొల్లారం మార్కెట్ లో ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగింపు





అల్వాల్, ఫిబ్రవరి 28,( విజన్ ఆంధ్ర): అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం మార్కెట్ లో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ ఆక్రమణలను శనివారంఅల్వాల్ మున్సిపల్ అధికారులు తొలగించారు. అల్వాల్ మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆక్రమణలను తొలగించినట్లు మల్కాజ్గిరి జోన్ ట్రాఫిక్ డిసిపి లక్ష్మీ తెలిపారు. సిపి అవినాష్ మహంతి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడానికి మార్కెట్ ఏరియాలో ఉన్న ఆక్రమణ లను తొలగించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా మచ్చబొల్లారం మార్కెట్ లో ఆక్రమణలతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జిహెచ్ఎంసి అధికారుల సమన్వయంతో ఆక్రమణ లను తొలగించినట్లు తెలిపారు. అల్వాల్ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ట్రాఫిక్ ఇబ్బందులు కలిగే విధంగా అక్రమ నిర్మాణాలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ట్రాఫిక్ డిసిపి లక్ష్మి కోరారు.

## పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలి

### మల్కాజిగిరి సీపీ అవినాష్ మహంతి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 28, (విజన్ ఆంధ్ర): పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదనిమల్కాజిగిరి పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. ఈ పోలీస్ కమిషనరేట్ టిటిఐలో పనిచేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా శనివారంనరసింహారావును మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు. అనంతరం మల్కాజిగిరి సీపీ అవినాష్ మహంతి ఐపిఎస్ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగంలో విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొం టూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థ వంతంగా, క్రమ శిక్షణతో పనిచేసి సేవలు అందించిననరసింహారావును ప్రత్యేకం గా అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని సూచించారు. పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని, వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, సీపీ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కో ఆపరేటివ్ ఏఓ ప్రదీప్, కో ఆపరేటివ్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

## సనాతన హిందూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక మీరు కులస్తులు

### పేద మేరు కులస్తులకు తన ట్రస్ట్ ద్వారా 10 కుట్టు మిషిన్లు ఉచితంగా అందజేత

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




నిజామాబాద్ ఫిబ్రవరి 28: (విజన్ ఆంధ్ర )సనాతన హిందూ సంస్కృతి సంప్రదాయాలకు మేరు కులస్తులు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారని వారు కుట్టే కుట్టు మిషన్లకు పూజ చేయనిదే బట్టలు కూడా కుట్టరని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. అది వారికి ఉన్న హిందూ సంస్కృతి యొక్క గొప్పదనం గౌరవం అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐక్యతకు మారుపేరు మేరు కులస్తులు అని అన్నారు. వారంతా ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వంతో వారికి రావాల్సిన ఫలాలను పోరాడి మరి దక్కించుకుంటారని పేర్కొన్నారు. టైలర్స్ డేకు తనకు ఎనలేని సంబంధం ఉందని, ప్రతి టైలర్స్ డే రోజున మేరు కులస్తులు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని వారికి ప్రోత్సాహం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా టైలర్స్ బట్టలు కుడితేనే మాలాంటి రాజకీయ నాయకులు ఖద్దరు బట్టలు ధరిస్తారని ఆయన అన్నారు. ప్రతివారు కూడా రెడీమేడ్ దుస్తులకు దూరంగా ఉండి దర్జీలు కష్టపడి కుట్టే బట్టలను ధరించాలన్నారు. ఈ సందర్భంగా మేరు కులస్తులలో అత్యంత పేదవారు గా ఉన్న టైలర్స్ కు ఎమ్మెల్యే తమ ట్రస్ట్ ద్వారా పది కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. దీంతో మేరు కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారిని వారు ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమం లో మేరు కుల సంఘం అధ్యక్షులు హన్మంతరావు మరియు కార్యవర్గం సభ్యులు. బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మి నారాయణ, చింతకాయల రాజేందర్,బెల్లల్ శశాంక్ , బీజేపీ నాయకులు అంత రెడ్డి హరీష్ రెడ్డి పందు బంటు ప్రవీణ్, మురళి, పవన్ ముండా, శివ, పాల్గొన్నారు

## ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 28,(విజన్ ఆంధ్ర): ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇంద్రనెహ్రూనగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవానికి ఆయన హాజరైనారు. ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నెల 25వ తేదీ నుండి మార్చి ఒకటి తేదీ వరకు ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుం దని హాజరైన భక్తులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముత్యాలు, మురళి, కృష్ణ, మాదాసు ఇస్తారీ, రామకృష్ణ, అమర్నాథ్, రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మార్చి 3న అలంపూర్ ఆలయాలు మూసివేత

### అలయాల ఈఓ దీప్తి



అలంపూర్ ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)మార్చి 3న కేతు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని శ్రీ శ్రీ శ్రీ జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మూసివేస్తున్నట్లు ఆలయ అర్చకులు, ఈఓ దీప్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణం రోజున ఉదయం 7:00 గంటలకు ఆలయాల తలుపులు మూసివేసి, భక్తులకు దర్శనాలను నిలిపివేస్తారు. మార్చి 4న ఉదయం 9:00 గంటలకు మహా మంగళహారతితో ఆలయాలు తిరిగి తెరిచి, భక్తులకు దర్శనం కల్పిస్తామని పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గ్రహించి సహకరించాలని ఆలయాల కార్యనిర్వాహణ అధికారి దీప్తికోరారు.

## వారాంతపు పరేడ్ పరిశీలన

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 ( విజన్ ఆంధ్ర ): వికారాబాద్ పరేడ్ గ్రౌండ్ లో వారాంతపు పరేడ్ పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా. వికారాబాద్ జిల్లా పరేడ్ మైదానంలో నిర్వహించిన వారాంతపు పరేడ్‌లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పాల్గొని, పోలీసు సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి, క్రమశిక్షణ, శారీరక దృఢత్వంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరేడ్ నిర్వహించడం వల్ల క్రమశిక్షణ, సమయపాలనతో పాటు ఒకరితో ఒకరికి సమన్వయం (కోఆర్డినేషన్) పెరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి సిబ్బంది విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించాలని, ఒత్తిడితో కూడిన విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చే విధంగా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,ఏఆర్ డిఎస్పి వీరేశ్,ఆర్ఐ లు,ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం అనేది శరీరానికే కానీ మనిషి మేధస్సుకు కాదు



నిజామాబాద్, ఫిబ్రవరి28:(విజన్ ఆంధ్ర)వైకల్యం అనేది శరీరానికే కానీ మనిషి మేధస్సుకు కాదని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి డి.పద్మ అనిల్ అన్నారు. ఎంతోమంది స్నేహ సొసైటీ దివ్యంగ విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించడం మనిషి మేధస్సుకు నిదర్శనమన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ దివ్యాంగ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకోని వారు మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కానీ మనిషి మేధస్సుకు కాదని అన్నారు.. వైకల్యాన్ని వీడి ఆత్మస్థైర్యం మానసిక స్థైర్యంతో ముందుకు వెళ్లడం ద్వారా అద్భుతాలు సృష్టించడం జరుగుతుందన్నారు.. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల నుండి ఇప్పటికే సుమారు ఐదుగురు విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించడం జిల్లాకే గర్వకారణం అన్నారు... కేవలం స్నేహ సొసైటీ విద్యార్థులే కాకుండా మన భారత దేశంలో ఎంతోమంది శారీరక వైకల్యాన్ని అధిగమించి వివిధ రంగాల్లో రాణించడం జరిగిందన్నారు. ఎన్నో అద్భుతాలు సృష్టించడం జరిగిందన్నారు. అంగవైకల్యంతో జన్మించినప్పటికీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరి ప్రోత్సాహం ఇచ్చినప్పుడే అంద విద్యార్థులైనప్పటికీ వివిధ రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తారని తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యంగా విద్యార్థులు తమలో దాగి ఉన్న మేదస్సుకు పదును పెట్టి రకరకాల సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించడం అభినందించదగ్గ విషయం అన్నారు. దివ్యంగా విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంచే దిశగా కృషి చేస్తున్న స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ రాజేశ్వరి,స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బందిని ఆమె అభినందించారు.. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు విజయనంద రావు, విజన్ ఎంపవర్ రాకేష్, ఆయా పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అనేది జీవన మనుగడలో చాలా ముఖ్యమైందన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు సైన్సు మీద ఆధారపడి ఉంటుందని తెలిపారు. సర్ సివి రామన్ అలాగే ఎంతో మంది నిపుణులు అద్భుతాలు సృష్టించిన విషయాలను విద్యార్థులకు సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఎంతో ఆసక్తిగా తిలకించి చేసిన ప్రదర్శనను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఎంతో అభినందించారు. పిల్లలను ఎప్పుడైనా ప్రోత్సహించినప్పుడే ఇలా ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జ్ఞాపికలు మెమొంటులతో ఘనంగా సన్మానించారు.

# ధాన్యం నిలువ చేసేందుకు వీలుగా గోడౌన్ లు సిద్ధం చేయాలి

### ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కలెక్టర్ తో కలిసి అధికారులతో సుదీర్ఘ సమీక్ష



నిజామాబాద్, ఫిబ్రవరి 28 : (విజన్ ఆంధ్ర )ప్రస్తుత సీజన్ లో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించే వరి ధాన్యాన్ని నిలువ చేసేందుకు వీలుగా గోడౌన్ లను గుర్తించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని స్టేట్ ఛాంబర్ లో శనివారం ఆయన కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి అధికారులతో సుదీర్ఘ నిర్వహించారు. ఒక్కో శాఖ వారిగా అభివృద్ధి పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యం ఎంత, లేవీ రూపంలో వారు ఎఫ్ సీ ఐ కి ఎంత పరిమాణంలో బియ్యం నిల్వలు అందించారు, ఇంకా ఎంత లేవీ రావాల్సి ఉంది, ఎన్ని గోడౌన్ లు అందుబాటులో ఉన్నాయి తదితర వివరాల గురించి సివిల్ సప్లై అధికారులను ఆరా తీశారు. ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ధాన్యం నిల్వ కోసం సరిపడా గిడ్డంగులను అందుబాటులో ఉండేలా ఇప్పటినుండే స్పష్టమైన ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని అన్నారు. లేవీ అందించడంలో విఫలమైన 57మంది డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుండి రూ. 276 కోట్లు రికవరీ చేసేందుకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అవసరమైన అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా మెరుగుపరిచే పనులు వేగంగా జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా పర్యవేక్షణ చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిరోధించాలని, క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు


# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీ గా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 28, (విజన్ ఆంధ్ర) పదవ తరగతి పరీక్షలను పకడ్బందీ గా నిర్వహించాలనీ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. జిల్లాలో మొత్తం 10,928 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, ఇందుకోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల విధులకు సంబంధించి 52 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 52 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 13 మంది సి-కస్టోడియన్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ ద్వారా 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అలాగే సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణాకు, ఫ్లయింగ్ స్క్వాడ్ల కోసం తగిన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖా అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అన్ని పరీక్షా కేంద్రాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సు వేళలను సర్దుబాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఆర్టీసీ, వైద్య, విద్యుత్, పోలీస్, రవాణా, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఫలితాల్లో 'ఆజాద్' ప్రభంజనం



కూసుమంచి, ఫిబ్రవరి 28 :(విజన్ ఆంధ్ర) ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహరుద్దీన్ మహ్మద్ తెలిపారు. శుక్రవారం రాత్రి విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ పొందిన 50మంది విద్యార్థులలో 45మంది అర్హత సాధించారని తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో మూడవర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించిన ఆజాద్ విద్యార్థులు ఆ ఆనందం మరువకముందే మళ్లీ తామేంటో నిరూపించి అత్యధికమంది క్వాలిఫై కావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

# అర్హులైన ఉపాధి కూలీలకు పని కల్పించాలి

### - రాష్ట పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, కమిషనర్ దివ్య దేవరాజన్,
### -ఎంపిడివో లతో కలిసి వి సీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్(రెవిన్యూ)డేవిడ



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం క్రింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాది హామీ పని కల్పించాలని రాష్ట పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్యదేవరాజన్ అన్నారు శనివారం హైదరాబాదు నుండి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ లు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఎం పి డి ఓ లు,ఎ పి ఎం లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఆమె కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ జాబ్ కార్డ్ కలిగి వున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. ఆదిశగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఇ జి యస్ ఎ పి ఓ లు ప్రతి గ్రామములో కూలీలతో మాట్లాడి పనికి వచ్చేలా సమావేశాలు నిర్వహించాలన్నారు. పని ప్రదేశాల వద్ద కూలీలకు త్రాగు నీరు, నీడ,ఓ ఆర్ యస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలకు పని కల్పించని వారి పై చర్యలు, తీసుకుంటామన్నారు. ఇంకా కొన్ని గ్రామాలలో ఉపాది హామీ పని మొదలు పెట్టలేదన్నారు. అధికారుల సమన్వయంతో వ్యవహరించి ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎం డెవిడ్, మండల పరిషత్ అధికారులు ఇ జి యస్ ఎ పి ఓ లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాబ్ కార్డు కలిగి వున్న ప్రతి ఒక్కరికి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ప్రారంబం కాని గ్రామాలలో వెంటనే కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు త్రాగు నీరు, నీడ ఓ ఆర్ యస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మండల పరిషత్ అబివృద్ధి అధికారులు ఇ జి యస్, ఎ పి ఎం లు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల ను పరిశీలించిన సెంట్రల్ నోడల్ అబ్జర్వర్

### కలెక్టరేట్ లో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష



నిజామాబాద్, ఫిబ్రవరి 28 : (విజన్ ఆంధ్ర)జిల్లాలో పీఎం శ్రీ నిధులు మంజూరైన పాఠశాలలను సెంట్రల్ నోడల్ అబ్జర్వర్ దేవేంద్ర కుమార్ రాయ్(జాయింట్ సెక్రెటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పీఎం శ్రీ నిధులతో కంజర, నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం పాఠశాలలలో చేపడుతున్న పనులను, జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పీఎం శ్రీ నిధులు మంజూరు చేసిన 40 పాఠశాలలకు చెందినా ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. పీఎం శ్రీ పాఠశాలలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. సెంట్రల్ నోడల్ అబ్జర్వర్ దేవేంద్ర కుమార్ మాట్లాడుతూ, పీఎం శ్రీ కార్యక్రమాల అమలు పట్ల పాఠశాలల్లో ఉపాధ్యాయులు శ్రద్ధ కనబరుస్తున్నారని అభినందించారు. విద్యార్థులు కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ప్రగతిని కనబరుస్తున్నారని, ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తన పరిశీలనలో గమనించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో పరిశుభ్రత, కిచెన్ గార్డెన్ల నిర్వహణ ఎంతో బాగుందని సంతృప్తి వెలిబుచ్చారు. కార్యక్రమాలను ఉపాధ్యాయులు అందరూ వారి వారి సామర్థ్యాలు ఇష్టాలకు అనుగుణంగా బాధ్యతలు తీసుకొని సమన్వయంతో పని చేసినట్లయితే అద్భుతమైన ఫలితాలు సాధించబడతాయని సూచించారు. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల అమలు కోసం సమయం ఇచ్చినట్లయితే సరైన విధంగా ప్లాన్ చేసుకొని ఇంకా మంచి ఫలితాలు సాధించగలుగుతామని హెడ్ మాస్టర్ లు అభిప్రాయాలను వెలిబుచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, సెంట్రల్ అబ్జర్వర్ పాఠశాలలలో కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి అభినందించడం సంతోషంగా ఉందని, ఈ స్ఫూర్తిని కొనసాగించడానికి జిల్లా విద్యాశాఖకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తామని అన్నారు. గత ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల హెచ్.ఎంలను ఈ సందర్భంగా అభినందించారు. పీఎం శ్రీ పాఠశాలల హెచ్.ఎంలు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి వల్ల విద్యార్థులు నుండి బాసర ట్రిపుల్ ఐ.టీ, ఇతర ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ప్రవేశాలు సాధిస్తున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, పీఎం శ్రీ నిధులను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ బడులలో సదుపాయాలను పెంపొందించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ఆర్.జే.డీ విజయలక్ష్మి బాయి, రాష్ట్ర అకాడమిక్ మానిటింగ్ ఆఫీసర్ శ్రీనాథ్, ఏ,డి నాగజ్యోతి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# మార్చి 15న తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం: డాక్టర్ పిడమర్తి రవి

### ఉద్యమకారుల సంఘం చైర్మన్ గా డాక్టర్ చిర్ర రాజు గౌడ్



ఖబ వరంగల్ అధ్యక్షులుగా ఎండల ప్రదీప్ ఖ నిజామాబాద్ రాష్ట్ర కన్వీనర్ గా ఎండి రహీం ఓయూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 15న తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం ఉస్మానియా యూనివర్సిటీలో ఉంటుందని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు తెలంగాణ ఉద్యమకారుల సమావేశం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పిడమర్తి రవి గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికి 250 గజాలు ఇంటి స్థలం కోసం అదే విధంగా ఉద్యమకారులకు పింఛన్ మరియు ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రధాన డిమాండ్తో ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు వేల సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు ఉద్యమకారులు తమ శ్రమను రాష్ట్ర సాధన కోసం ఉపయోగించే అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని అలాంటి వారిని అందర్నీ గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ మహిళా సంఘం అధ్యక్షురాలుగా వరలక్ష్మితెలంగాణ మహిళా సంఘం అధ్యక్షురాలుగా వరలక్ష్మి గారిని నియమించడం జరిగింది మహిళల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వరలక్ష్మి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అదేవిధంగా మార్వాడి గో బ్యాక్ చేసి చైర్మన్గా పగిడిపల్లి శ్యామ్ (తెలంగాణ శ్యామ్) కన్వీనర్ గా రాములు నేత పగిడి మర్రి తెలంగాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా చందూలాల్ నాయక్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం కో చైర్మన్గా తోట హరీష్ గార్లను నియమించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మీసాల మల్లేష్, డాక్టర్ బొమ్మెర స్టాలిన్, శ్రీనాథ్ వడ్డెర,కుమార్ సాగర్, సంజయ్ గౌడ్, బుర్ర సురేష్, మేడి విజయ్, బోరెల్లి సురేష్ , కోటగిరి ఉషారాణి, నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోతుకుంట రాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి రైతులు, స్థలయాజమానులు స్వచ్ఛంధంగా ముందుకు రావడం హర్షనీయం

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 28, (విజన్ ఆంధ్ర): లోతుకుంటరాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి రైతులు, స్థలయాజమానులు స్వచ్ఛంధంగా ముందుకు రావడం హర్షనీయమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోతుకుంట రైతులు, స్థల యజమానులతో కలెక్టరేట్ విసి హాల్ లో జిల్లా స్థాయి చర్చల కమిటీ (డిఎల్ఎన్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని, అందులో భాగంగా పోతాయిపల్లి అవార్డు పాస్ అయిందని, రాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి లోతుకుంట రైతులు, స్థలయాజమానులు స్వచ్ఛంధంగా ముందుకు రావడం హర్షనీయమన్నారు. తమ భూమి ఎంతో విలువైనదని, దానికి తగినట్లుగా మంచి రేటు (సుమారు రూ. 1,50,000 వరకు) ఇవ్వాలని రైతులు కలెక్టర్ ను కోరగా, కలెక్టర్ స్పందిస్తూ గత మూడు సంవత్సరాలుగా లోతుకుంటలో ఎలాంటి క్రయవిక్రయాలు (సేల్స్ ట్రాన్ జాక్షన్స్) జరగలేదని, అందుకు గాను అల్వాల్ సబ్-రిజిస్ట్రార్ రికార్డులలో ఆ ప్రాంతానికి సంబంధించిన ధరలను పరిగణలోనికి తీసుకొని మంచిరేటు నిర్ణయించామని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం తరపున రైతులకు అత్యుత్తమ రేటు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ నిర్ణయంతో రైతులు, స్థల యజమానులు సంతృప్తి వ్యక్తం చేసి, అంగీకారం తెలిపారు. దీంతో ఈ సమావేశం విజయ వంతమైంది. ఈ కార్యక్రమంలో ఎల్ఎ(ఇండ్స్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.మాలతి, హెచ్ఎండిఎ అధికారులు, అల్వాల్ తహసీల్దారు రాములు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సర్పంచ్ సునీత మహేష్

### విద్య ఉపాధి పారిశుద్ధ్య కార్యక్రమం ద్వారా గ్రామ అభివృద్ధి జరుగుతుంది
### సర్పంచ్ సునీత మహేష్

జూలూరుపాడు ఫిబ్రవరి 28 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగళ్ల తండా పాఠశాల పిల్లల విద్య పట్ల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు తీసుకుంటున్న శ్రద్ధను గమనించి పిల్లలను చదువులను పరిశీలించి ఉపాధ్యాయులను ప్రశంసించారు. అలాగే ఉపాధి హామీ పనులను సందర్శించిన సర్పంచ్ సునీత మహేష్ ఉపాధి హామీ పనులను ప్రతి రైతు కూలీలు సద్వినియోగం చేసుకొని తద్వారా సంక్షేమ పథకాలకు కారకులు కావాలని రానున్న కాలంలో ఉపాధి హామీ కార్డు ప్రాముఖ్యత ఎంతో విలువైనది అని వివరించారు. గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ పంచాయతీలో తగు పారిశుద్ధ్య పనులను సక్రమంగా చేయాలని తద్వారా ప్రజలు వ్యాధుల భారం నుంచి ఆరోగ్యంగా ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు.

# విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారం అందించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర):విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచి కరమైన ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శనివారం పోచంపల్లి మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలికల వసతి గృహంలోని విద్యార్థినుల నివాస సదుపాయాలు, భోజన వసతి, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లు మరియు విద్యా వాతావరణాన్ని పరిశీలించారు. వసతి గృహంలో అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. గదుల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు.విద్యార్థినులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పలువురికి కారుణ్య నియామకాల ద్వారా పోస్టుల భర్తీ

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, ఫిబ్రవరి 28,(విజన్ ఆంధ్రా);జిల్లాలో కారుణ్య నియామకల ద్వారా పోస్టులు భర్తీ చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 29 కారుణ్య నియామకాల సంబంధించి 20 నియామకాలను పూర్తి చేసినట్లు వివరించారు. 20 పోస్టులలో.. 13 జూనియర్ అసిస్టెంట్ 6 ఆఫీస్ సబార్డినేట్, 1 కామాటి పోస్టును భర్తీ చేశామని అన్నారు. వీరిని వివిధ శాఖలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగతా 9 పోస్టులు రోస్టర్ అంశాలతో ముడిపడి ఉన్నందున ఆ పోస్టులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కారుణ్య నియామకాలు అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహించి, పారదర్శకంగా పూర్తి చేశామని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

# శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి ధ్వారా దేశం అన్ని రంగాలలో పురోగతి

### వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ సతీష్



జన్నారం, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) : శాస్త్ర విజ్ఞా నం అభివృద్ధి ధ్వారా దేశం అన్ని రంగాలలో పురో గతి సాధిస్తుందని వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ సతీష్ అన్నారు. శనివారంరోజున జన్నారం మండ లంలోని కలమడుగు గ్రామంలో వున్న వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జాతీయ సైన్స్ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులు తయారు చేసిన పలు సైన్స్ పరికరాలు అం దరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం సమాజ అభి వృద్ధికి పునాది అని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల విద్య, వైద్యం, వ్యవసాయం, అంతరిక్ష రంగాల లో విశేష మార్పులు చోటుచేసుకున్నాయని అన్నా రు. విద్యార్థులు సైన్స్ పై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 విజన్ ఆంధ్ర
మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా కుష్బూ గుప్తా శనివారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కుష్బూ గుప్తా ను కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్,,,గృహ నిర్మాణ శాఖ పి.డి.ఉపేందర్ రెడ్డి,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్,డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్,పౌర సరఫరాల శాఖడి.ఎం.రవి నాయక్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఏ.ఓ.సువర్ణ రాజ్,ఇస్రా నాయక్, జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ అధికారుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం,జిల్లా అభివృద్ధి కి కలసికట్టుగా పనిచేయాలని అన్నారు

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీ.పీ

నిజామాబాద్, ఫిబ్రవరి 28 :( విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సందర్శించారు. అంతకుముందు మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. సుదీర్ఘ కాలం నుంచి పలు పనులు పెండింగ్ లోనే ఉండడం గమనించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జీ.జీ.హెచ్ లో కొనసాగుతున్న ప్రసూతి సేవల విభాగాన్ని వెంటనే ఎం.సీ.హెచ్ లోకి మార్చాలని ఆదేశించారు. అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత వైద్యులతో ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, కొత్తగా అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు, ఇంకనూ సమకూర్చాల్సి ఉన్న సదుపాయాలు తదితర వాటి గురించి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వైద్య విభాగాల అధిపతులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో



180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వీటికి వేల రూపాయల రుసుము వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్య రంగాల పని తీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తున్నామని గుర్తు చేశారు. కొంతమంది సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకించి బయో మెట్రిక్ హాజరు వేసుకుని వెళ్ళిపోతున్న సిబ్బందిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. సమీక్షలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాములు, వివిధ విభాగాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## నారాయణ ఈ -టెక్నో పాఠశాలలో ఘనంగా " సైన్స్ డే" వేడుకలు

నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ పై పాఠశాల స్థాయి నుంచె ఆసక్తి పెంచుకోవాలని, ఆధునిక కాలంలో సైన్స్‌పై అవగాహన పెంచుకొని పరిశోధనల వైపు దృష్టి సాధించాలని నారాయణ ఈ- టెక్నో పాఠశాల కుషాయిగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ అపరంజిత అన్నారు శనివారం. చరపల్లి పరిధిలోని నారాయణ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా సైన్స్ డే ను వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అపరంజిత వివిధ తరగతుల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ విభాగాలను పర్యవేక్షించే విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక ప్రాజెక్ట్ లు, ప్రయోగాలు చేయడం ద్వారా భవిష్యత్తులో సైన్స్ అండ్ టెక్నాలజీ పై పరిశోధనలు చేయడానికి ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు వివిధ రకాల పరికల్పనలకు ఉపకరించే ప్రదర్శనలు అద్భుతంగా వివరించారు. ఈ సైన్స్ వేడుకలు కు వచ్చేసిన తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆషాన్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు , అపూర్వ, అనూష,, గీతిక, భార్గవి,అపూర్వ, ఫిజికల్ డైరెక్టర్ గోపి, వివిధ తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: ఎంపీ జి. నగేష్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, (విజన్ ఆంధ్ర) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేశ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ ) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాల పనితీరు, పథకాల అమలు తీరుపై ఎంపీ సుదీర్ఘంగా సమీక్ష జరిపారు. **గడువులోగా లక్ష్యాల పూర్తి**సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ, ప్రభుత్వ గ్రాంట్లు, నిధుల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను రాబోయే 45 రోజుల్లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, 'ఇన్ టైమ్'లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు.**రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం**వ్యవసాయ రంగంపై సమీక్షిస్తూ, సాగు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన అమలుపై ఆరా తీశారు. ప్రతి రైతుకూ సాయిల్ హెల్త్ కార్డులు అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. పశువ్యాధి నియంత్రణ, ఉద్యానవన శాఖ ద్వారా అందుతున్న ప్రోత్సాహకాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు.**విద్య, వైద్యంపై ప్రత్యేక నిఘా**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఎంపీ సూచించారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. యువతకు పీఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీలో జాప్యం



జరగకూడదని స్పష్టం చేశారు.మౌలిక వసతులు – రవాణా సౌకర్యాలుఉపాధి హామీ పథకం కింద గరిష్టంగా పనిదినాలు కల్పించాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఆర్డీఓను ఆదేశించారు. పీఎంజీఎస్‌వై కింద చేపట్టిన గ్రామీణ రోడ్డు పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మున్సిపల్ పరిధిలో మిషన్ అమృత్ కింద తాగునీరు, మురుగునీటి పారుదల పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. వీటితో పాటు జిల్లాలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల ఏర్పాటు, డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునికీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.సంక్షేమ పథకాలు & గిరిజన అభివృద్ధిమహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లు అందేలా చూడాలని అధికారులను కోరారు. గిరిజన ప్రాంతాల్లో పీఎం జన్మన్, పీఎం అజయ్ ప్రోగ్రామ్‌ల అమలును ప్రత్యేకంగా సమీక్షించారు. పీఎం ఆవాస్ యోజన ఇళ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, జాతీయ రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను ఎంపీ ఆదేశించారు. సివిల్ సప్లై ద్వారా రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలని, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ పథకాలలో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎంపీ సూచించిన విధంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అభివృద్ధి లక్ష్యాలను చేరుకుంటామని వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, డి ఆర్ డి ఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల జీతాలపై మాట్లాడడం సరికాదు

తొర్రూరు ఫిబ్రవరి 28(విజన్ ఆంధ్ర)తెలంగాణ విద్యా కమీషన్ రిపోర్టులో ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఉన్నాయని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ధరావత్ కిషన్ నాయక్, బోడా రమేష్ లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమీషన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి తెలంగాణలోని విద్యా వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి నేటి పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులను సూచించాలంటే కమీషన్ మాత్రం ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని కుదించి విద్యా వ్యవస్థకి నిధులు మళ్లించాలనే విధంగా జీతాలపై మాట్లాడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,తరగతి గదికి ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తేనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ ని నిలిపివేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దాదాపు 20 నుండి 25 సంవత్సరాలు పనిచేసిన ఒక్క ప్రమోషనుకు నోచుకోకుండా ఎంతో మంది రిటైర్డ్ అయ్యారని,ఉన్నత పాఠశాల హెచ్ఎంల విషయంలో కూడా పదోన్నతులు 50 శాతం మాత్రమే కల్పించాలని కోరడం అక్షేపనీయమని,ప్రస్తుతం లాగే హెడ్మాస్టర్ల పదోన్నతులు ఉండాలని కోరారు.ప్రీ ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు కేవలం ఇంగ్లీష్



మీడియాలోనే బోధన చేయాలనే సిఫారసును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఒకటి నుండి ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే ఉండాలని కోరారు.ఉపాధ్యాయుల జీతభత్యాల విషయం పిఆర్సి పరిధిలో ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని వెంటనే విద్యా కమీషన్ రిపోర్టులో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో సమీక్ష సమావేశం




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)మార్చి రెండవ తేదీ నుండి ప్రారంభించబోయే 100 రోజుల హెల్త్ మిషన్ లో ఎన్ సి డి కి సంబంధించి న అంశములకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య పేర్కొన్నారు. ఈరోజు వరంగల్ డిఎంహెచ్ఓ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సీడి కార్యక్రమానికి సంబంధించి స్క్రీనింగ్ తక్కువగా నమోదైన ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు మరియు స్టాఫ్ నర్స్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరంలు పైబడినవవారందరినీ త్వరగా స్క్రీనింగ్ పూర్తి చేయడంతో పాటు గుర్తించిన బీపీ షుగర్ మరియు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకి తగిన ఫాలో అప్ సేవలు అందించాలని, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను ఎంజీఎం క్యాన్సర్ డే కేర్ సెంటర్ లో పరీక్షలకు తీసుకువెళ్లాలని సూచించారు. తమ యొక్క పరిధిలోని వృద్ధాశ్రమాలను తరచుగా సందర్శించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎన్సీడీ చికిత్స యొక్క న్యూ ప్రోటోకాల్స్ గురించి డాక్టర్ నాగరాజు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ , డాక్టర్ నాగరాజు, హెల్త్ సూపర్వైజర్ల శ్రీనివాసరెడ్డి, డీడియం ప్రవీణ్ సోషల్ వర్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లకు సన్మానం

### -- విశ్వ హిందూ పరిషత్ అభినందనలు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 విజన్ ఆంధ్ర కార్పొరేషన్ తొలి పాలక మండలినిపాలమూరు పట్టణంలో ఆధ్యాత్మిక, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఉత్సవ కమిటీ అధ్యక్షులు అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పాలమూరు కార్పొరేషన్ మేయర్ గుమాల మమత ముదిరాజ్, డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డిని కార్పోరేటర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పట్టణ ప్రముఖుల సమక్షంలో వైభవంగా సన్మా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మేయర్ గుమ్మల్ మమత ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో ఈ బాధ్యతలు స్వీకరించిన తాను పట్టణ సమగ్ర అభివృద్ధి, పారదర్శక పరిపాలన, మౌలిక వసతుల మెరుగుదల, శుభ్రత, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గణేష్ ఉత్సవ సమితి వంటి సాంస్కృతిక సంస్థలు సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు.డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాలమూరు పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తమపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పీ) జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ధర్మం, సంస్కృతి, సమాజ శ్రేయస్సును కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు



చేపట్టాలని ఆకాంక్షించారు. పాలమూరు పట్టణంలో హిందూ సమాజ ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ, సేవా కార్యక్రమాల నిర్వహణలో గణేష్ ఉత్సవ సమితి ఎప్పటికీ ముందుండాలని అన్నారు. నూతన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, పట్టణాభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి బాలయ్య, మనోహర్ రెడ్డి, గోపాల్ యాదవ్, రాములు, అంజయ్య, మోహన్ యాదవ్, వసంతపు వెంకటేష్, లక్ష్మణ్, నాగరాజు, రెబ్బ విగ్నేష్, నల్లమద్ది సురేందర్ రెడ్డి, జనార్దన్, మాల్యాద్రి రెడ్డి, బీచని శ్రీధర్, బుచ్చా రెడ్డి, నరేందర్, నలిగేసి లక్ష్మీనారాయణ, సానేమ్ నిరంజన్, శ్రీశైలం, దయనంద్, మఠం మయుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. వారు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు.పాలమూరు పట్టణ అభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, సమాజ శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని కార్యక్రమంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచారు .

## సాయి ఎక్సలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మెగా సైన్స్ ఫెయిర్

జూలూరుపాడు మార్చి 1 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండల కేంద్రంలో సాయి ఎక్సలెంట్ స్కూల్ నందు ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సి. వి. రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును పురస్కరించుకొని మండల కేంద్రంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో మెగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు ఎస్సై రవి, జేఎన్టీయూ హైద్రాబాద్ జే ఏ సీ చైర్మన్ డా. రంజిత్ మందలు హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులు ప్రదర్శనలో పెట్టినటువంటి ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చిన్ననాటి నుంచి చిన్నచిన్న ప్రయోగాలు చేసి దేశ అభివృద్ధికి బాటలేయాలని కోరారు. విద్యార్థుల్లో సైన్స్ ఫెయిర్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిలో పరిశోధనాత్మకతను వెలికి తీస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అదేవిధంగా మన మండల కేంద్రంలో పట్టణ స్థాయి విద్యను అంది స్తూ, డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయటం చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. అనంతరం జే ఎన్ టీ యూ హైద్రాబాద్ జే ఏ సీ చైర్మన్ డా. రంజిత్ మంద మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగానికి సాధనం కాదని, అది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తి, ఆలోచనా విధానాన్ని మలిచే ప్రక్రియ, సమాజాన్ని మార్పు దిశగా నడిపించే సాధనం అని పేర్కొన్నారు.శాస్త్ర విజ్ఞానం అనేది ప్రశ్నించే ధైర్యాన్ని పెంపొందిస్తుందని, సందేహించే మనసే ఆవిష్కరణలకు పునాది అవుతుందని వివరించారు.ప్రస్తుత తరంలో పోటీ ఎంత పెరిగిందో, ఆ పోటీలో నిలవాలంటే గుణాత్మక విద్య, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంత అవసరమో విద్యార్థులకు స్పష్టంగా చెప్పారు. అనంతరం



సైన్స్ ఫెయిర్ లో ఏర్పాటుచేసిన విద్యార్థుల ప్రాజెక్టులను తిలకించి అభినందించారు. విద్యారంగంలో తనదైన ముద్ర వేసుకుంటున్న స్కూల్ ఛైర్మన్ హుస్సేన్ గారు, కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ గారిని అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎప్పుడైనా అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు హరిత ఫౌండేషన్ ద్వారా ఆర్ ఓ ప్లాంట్‌ను స్పాన్సర్ చేయిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్,వెంగ న్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, బేతాళపాడు సర్పంచ్ మహేష్, నాయకులు వళ్ళోజి రమేష్, కిషన్, భవిష్య కళాశాల కరస్పాండెంట్ రాంరెడ్డి, ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా సెక్రటరీ, సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ జోహార్ జో, సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన నాగలక్ష్మి, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నభీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, ఉదయభాను, పావని, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రిచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, హైమావతి, శాంతమ్మ, భాస్కర్, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీరామ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 10 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు

### -- ఇన్చార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 విజన్ ఆంధ్ర జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు (సి.ఎస్), డిపార్ట్మెంటల్ అధికారులు (డి.ఓ)లకు ఓరియెంటేషన్‌కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జీ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించే బాధ్యత సి.ఎస్., డి.ఓలపై ఉందన్నారు. అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, 10 వ తరగతి పరీక్షలను సజావుగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాలకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులను హాల్ టికెట్ , అవసరమైన స్టేషనరీతో మాత్రమే అనుమతించాలని, పూర్తిస్థాయి తనిఖీ అనంతరం కేంద్రంలోకి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలవరకు ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించవొచ్చని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు సీసీటీవీ నిఘాలోనే తెరవాలని సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల ఏర్పాటు, ఏ.ఎన్.యంల చేత మెడికల్ డెస్క్ ఏర్పాటు చేయాలని, తరగతి గదుల్లో సరిపడా టేబుళ్లు, కుర్చీలు, తగిన వెలుతురు , గాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షలను పారదర్శకంగా, ఎటువంటి సంఘటనలకు తావు ఇవ్వకుండా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద భారత న్యాయ సంహిత (దీమీ) సెక్షన్ 163, సీఆర్‌పీసీ సెక్షన్ 144 అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ పరీక్షా కేంద్రాల్లో అనుమతించబడవని తెలిపారు. ప్రతి కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు , సిబ్బంది తమ వెంట తీసుకువచ్చే బ్యాగులు, పుస్తకాలు, సెల్‌ఫోన్లను ఎటువంటి రుసుము లేకుండా భద్రపరచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్షల కాలంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖల సమన్వయంతో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మకంగా గుర్తించిన కేంద్రాలను ఈ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికా ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కమలాకర్, సి.యం.ఓ సుధాకర్ రెడ్డి, ఏ.యం.ఓ డి. శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై అందుబాటులో వ్యవసాయ డ్రోన్స్

జన్నారం, ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) : సబ్సిడీపై వ్యవసాయ డ్రోన్స్ అందుబాటులో వున్నాయని జన్నారం మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. శనివారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం రా యితీ మీద గరిష్టంగా నాలుగు లక్షల వరకు సబ్సి డీతో వ్యవసాయ డ్రోన్లను పంపిణీ చేయుటకు దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల మహిళా సంఘాలు, సొసైటీలు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్లు దరఖాస్తు చేసుకోగలరని మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ పథకానికి పిఎసిఎస్ సొసైటీలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ , రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మాత్రమే అర్హుల ని ఆయన తెలిపారు.

## ఎఫ్ ఎ ఐ యం ఎ జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అశ్విని నవదీప్



మహబూబ్ నగర్ అర్బన్ ఫిబ్రవరి 28 విజన్ ఆంధ్ర ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్ ఎ ఐ యం ఎ)జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అశ్విని నవదీవ్ నియమితులయ్యారు. మహబూబ్ నగర్ లోని పాల్సబ్ గుట్ట వీధికి చెందిన డాక్టర్ అశ్విని నవదీప్ హనుమకొండ లోని యం జి యం ఆసుపత్రి లో హౌస్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధిగా , మెడిసర్కిల్ వ్యవస్థాపకుడిగా వైద్య విద్యార్థుల సమస్యల సాధనకు , జూనియర్ వైద్యుల డిమాండ్ల పరిష్కారం కోసం తన వంతుగా చురుకైన పాత్రను పోషిస్తున్న డాక్టర్ అశ్విని నవదీప్ సేవలను గుర్తించిన ఎఫ్ ఎ ఐ యం ఎ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టర్ అశ్విని నవదీప్ కు జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ సభ్యులుగా నియమితులైన డాక్టర్ అశ్విని నవదీప్ మాట్లాడుతూ కేఎంసీ నుంచి జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు.జాతీయ కార్యవర్గ సభ్యులుగా తన నియామకానికి సహకరించిన ఫైమా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్ , జాతీయ ప్రతినిధులైన మనీష్, రోహన్, సందీప్ దాగర్, సాజల్, జైదీప్ కు డాక్టర్ నవదీప్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల తరఫున సమర్థంగా ప్రాతినిధ్యం వహిస్తానన్నారు. ఇదిలా ఉండగా పాలమూరు కు చెందిన యువ వైద్యులు

డాక్టర్ అశ్విని నవదీప్ ఎఫ్ ఎ ఐ యం ఎ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియామకం కావడంపై పలువురు ప్రముఖులు , సహచర వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

## ప్రశాంతంగా నైపుణ్య శిక్షణ ఫైనల్ పరీక్షలు గుండా మనోహర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన మహిళా అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న కంప్యూటర్, మగ్గం వర్క్, బ్యూటీషన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు శనివారం ఫైనల్ పరీక్షలు మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షను సెట్విన్ సంస్థ నిర్వహిస్తుందని మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు . ఈ పరీక్షను మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ , ఇంచార్జీ నిజలింగప్ప మరియు సెట్విన్ ఇంచార్జీ విజయ్ కుమార్ సమర్థంగా పర్యవేక్షించారు. ఫైనల్ పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. మహిళలు సాధించిన నైపుణ్యాలు వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని, ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు బాటలు వేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఏళ్లుగా కొనసాగుతున్న ఇసుక అక్రమ దందా..!

**కొంతకాలం అభివృద్ధి మరి కొంతకాలం ఇందిరమ్మ ఇల్లు**
**కన్నెత్తి చూడని రెవెన్యూ పోలీస్ మైనింగ్ పంచాయత్ రాజ్ అధికారులు**
**కందకా లు తవ్వుతారు.. కఠిన ఆంక్షలు అంటారు.. కానీ జరిగేదంతా దందాలి**
**సీతంపేట చిన్న మండవ చెక్ పోస్ట్ లు నామ మాత్రమేనాలి..?**
**200 పైగా ట్రాక్టర్ల తో ఇసుక అక్రమ దందా ఆగేనాలి..?**





చింతకాని ఫిబ్రవరి 28 విజన్ ఆంధ్రఖమ్మం జిల్లా కేంద్రానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో గత కొన్ని సంవత్సరాలుగా హద్దు అదుపు లేకుండా ఇసుక బకాసురులు ఎటువంటి అనుమతులు లేకోకుండా నిత్యం ఉదయం సాయంత్రం పట్టపగలు అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా లక్షలాది రూపాయల ఇసుక వ్యాపారం బహిరంగంగా జరుగుతున్నప్పటికీ సంబంధిత జిల్లా మండల స్థాయి అధికారులలో చలనం లేకపోవడం విశేషం. గత ప్రభుత్వ హయాంలో కందకాలు తవ్వారు.. కందకాలు కాలక్రమంలో కలిసిపోయాయి మళ్ళీ అదే ప్రాంతంలో విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా కొనసాగటం పట్ల పలు విమర్శలు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. విజన్ ఆంధ్ర ప్రతినిధి సేకరించిన సమాచారం ప్రకారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్న మండవ తిమ్మినేనిపాలెం ఇసుక అక్రమార్కులకు నిత్యం లక్షలాది రూపాయల అక్రమ ఆర్జనకు బంగారు బాతులుగా మారిందని ఆరోపణలు గత ప్రభుత్వ హయాము నుండి నేటి ప్రజా ప్రభుత్వం వరకు బహిరంగ రహస్యమే. ప్రధానంగా బోనకల్ చింతకాని మండలాలకు చెందిన ట్రాక్టర్లతో పాటు ఖమ్మం అర్బన్ ప్రాంతానికి చెందిన సుమారు 200 ట్రాక్టర్లతో నిత్యం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా కొనసాగించటం విశేషం. చిన్న మండవ తిమ్మినేనిపాలెం గ్రామాల సరిహద్దుల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేసి రెవిన్యూ పంచాయతీ పోలీస్ అధికారులు గస్తీ కాస్తున్నట్లు మండల అధికారులు ప్రకటిస్తారు ఆమేరకు చెక్పోస్టులు యధావిధిగా ఉంటాయి కానీ ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై ఒక జాతర తలపించే విధంగా నిత్యం పట్టపగలు మిట్ట మధ్యాహ్నం రాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా విచ్చల విడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చింతకాని మండలంలోని 26 గ్రామపంచాయతీలకు బోనకల్ మండలంలోని గ్రామాలకు ఖమ్మం అర్బన్ పరిలోని ధంసలాపురం అగ్రహారం ముస్తఫా నగర్ మమత మెడికల్ కళాశాల ప్రాంతంలో నిత్యం చిన్న మండవ తిమ్మినేనిపాలెం ఇసుక అక్రమార్కులు ఇసుక ట్రాక్టర్లను అడ్డాల వద్దకు తరలిస్తూ లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న సంబంధిత అధికారులు ఉలుకు పలుకు లేకుండా వ్యవహరించటం సంచలనం కలిగిస్తుంది. ఏదో ఉన్నామా అన్నట్లుగా అప్పుడప్పుడు రెవిన్యూ పోలీస్ అధికారులు చిన్న మండవ తిమ్మినేనిపాలెం ఇసుక అక్రమ రవాణా ప్రదేశాలకు కంటి తుడుపు చర్యగా తనిఖీలకు వెళ్తారు. అధికారుల కదలికలను ప్రైవేటు సైన్యం ద్వారా పసికట్టిన కొందరు అధికారులు తనిఖీలు చేసి వెళ్లే దాకా పట్టుబడి కాకుండా వ్యవసాయ పొలాల్లో దారి మళ్లించి జాగ్రత్త పడతారు. ఇక యధావిధిగా అర్బన్ ఇతర ప్రాంతాల నుండి వచ్చే ఇసుక ట్రాక్టర్లను ఒకటి లేదా రెండు స్వాధీనం చేసుకొని కొన్ని శాఖల అధికారులు ఆ ప్రాంతంలో హడావుడి చేస్తారు. ఆ తర్వాత యధావిధిగా ఇసుక అక్రమ రవాణా దర్జాగా ఎటువంటి జంకు బొంకు లేకుండా రెండు చెక్పోస్టను దాటి యధావిధిగా ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిలో నుండి ఇతర మార్గాల ద్వారా గమ్యస్థానాలకు చేర్చి ఆగ మేఘాలమీద మళ్లీ ఇసుక రవాణాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల లక్షలాది రూపాయల ప్రజాధనం అక్రమార్కుల జేబుల లో చేరుతుందని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కాగా గతంలో నేటి మాదిరిగా చీఫ్ పోస్టులు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఏకంగా నది ఏట్లో రహదారి నిర్మాణం చేసి ఒక్కొక్క ట్రాక్టర్కు వెయ్యి రూపాయల వసూలు చేసిన వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటికీ ముగ్గురు మండలాధికారులపై చర్యలు తీసుకున్నారు. ఒకరిద్దరిపై కేసులు పెట్టిన ట్లు తెలుస్తోంది. కొన్ని ప్రశ్నించే గొంతుకలు అందించిన వార్తా కథనాలకు దారిని సైతం అక్రమ పాస్ పుస్తకాల జారీ... దారి ఖర్చులు కింద వెయ్యి రూపాలు అక్రమ వసూళ్లు.. ఆపై ఫిర్యాదులు మళ్లీ యధావిధిగా రవాణా జరుగుతోందా.. అనుభవాలు మరవకముందే మళ్లీ ఇసుక అక్రమార్కులు రెచ్చిపోతున్నట్లు స్థానిక మండల ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. గతం నుండి కందకాల నిర్మాణం ఆపై ధ్వంసం యధావిధిగా మూడు పూలు ఆరుకాయలు గా అక్రమ వ్యాపారం రాజ్యమేలుతున్న పట్టించుకున్న యంత్రాంగాలు లేవు అనేది బహిరంగ సత్యమే. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజా ప్రభుత్వం స్పందించి అక్రమ ఇసుక మాఫియా ను అడ్డు కో వాలని అడ్డుకట్ట వేయావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజాధనాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు

## గంజాయి మత్తును నుండి యువతను కాపాడుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**
**వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం**
**గంజాయి రహిత నగరంగా మారుద్దాం**
**గంజాయిను విక్రయించే కీలక వ్యక్తులను పట్టుకొండి**
**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించండి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర)దేశ భవిష్యత్తుయిన యువత గంజాయి మత్తు బానిసలు కాకుండా గంజాయి విక్రయించే మూలాలపై దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని శనివారం కాకతీయ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని,చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా యం.జి.యం, రైల్వే స్టేషన్ల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొంకుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, అక్రమ ఇసుక రవాణాపై స్టేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఎవరైన ఆలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, అలాగే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్,రాజమహేంద్ర నాయక్,కవిత, శుభంనాగ్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, అర్.ఐలు ఎస్.ఐలు పాల్గోన్నారు.

## వైద్యులు పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం పై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 28 (విజన్ ఆంధ్ర) : కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల లో నిర్వహిస్తున్న వైద్య కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని,అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35% మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇంకా 65% మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్యశాలు పొందలేకపోతున్నారని, అందువల్ల వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ అంతంలేని చదువని, భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్ కి ఇది ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తులో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ ను ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# బోడుప్పల్ ఆర్ఐ మేడం రూటే సపరేట్..!!

**సర్కారు స్థలాల సంరక్షణ "అమె"కు పట్టదు..?**
**సమాచారం కోసం సంప్రదిస్తే నెంబరు బ్లాక్ లిస్ట్ లోకే....**
**మేడిపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రకళ తీరే వేరు**






బోడుప్పల్,మార్చి01(విజన్ ఆంధ్ర ప్రతినిధి): అమె బాధ్యత కలిగిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమే పరిధిలో ఉన్న సర్కారు భూములను కంటికి రెప్పలా కాపాడి ప్రభుత్వ వినియోగానికి దోహదపడాలి.విద్యార్థుల భవిష్యత్ కోసం సర్టిఫికేట్లు తర్వగా అదించేందుకు అందుబాటులో ఉండాలి కానీ మేడిపల్లి మండల బోడుప్పల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రకళ రూటే సెపరేట్ గా ఉంది... ప్రభుత్వ భూముల్లో అక్రమ మార్కులు చేపడుతున్న నిర్మాణాలపై ఫిర్యాదు చేసే వారి ఫోన్ నెంబర్లను బ్లాక్ లిస్ట్ లో పెడుతూ కబ్జాదారులకు ఫుల్ సపోర్ట్ చేస్తుంది. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే నీకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు అంటూ దురుసుగా సమాధానం చెప్తుంది.సర్టిఫికేట్ల కోస విద్యార్థులు,వారి తల్లిదండ్రులు కార్యాలయానికి వెళ్ళితే దొరకదు...పైగా ఇదిలేదు అదిలేదు అంటూ కొర్రిలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇంతా జరుగుతున్న పై అధికారులు ఎమైన చర్యలు తీసుకుంటారా అంటే వారిని కూడా తప్పుదోవ పట్టిస్తూ తప్పుడు రిపోర్ట్ ఇస్తుందోని బోడుప్పల్ వాసులు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు..ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుచున్నారు.

మాకేంటి.. లాభం..! దురుసు సమాధానాలు

ప్రభుత్వ భూముల్లో కబ్జా గురించి ప్రశ్నించినప్పుడు "నీకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు" అంటూ దురుసుగా స్పందిస్తున్నారని స్థానికులు చెప్పారు.ఆ ఆధికారి తాను పని చేస్తున్న బోడుప్పల్ లో

అక్రమార్కులకు ఊతమిస్తూ వారికి ఎంత సమయం కావాలో ఇస్తుంది...ఎవ్వరైనా



సామాన్యులు.... సామాజిక కార్యకర్తలు

కార్యాలయానికి వస్తున్నారని చూసి పనిలో హడావుడి చేస్తూ దొరకదు సరి కదా సమయం

ఇవ్వదూ....ఫిర్యాదు చేసే వారి ఫోన్ నెంబర్లను బ్లాక్ లిస్ట్ లో పెడుతూ కబ్జాదారులకు ఫుల్ సపోర్ట్ చేస్తుంది.

వీరి పని తీరుపై నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముడుపులు చెల్లిస్తే పనులన్ని సక్రమమే...?

బోడుప్పల్ ఆర్ఐ వ్యవహారంపై స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. "ముడుపులు చెల్లిస్తే పనులు సక్రమంగా పూర్తవుతాయి, అర్హత లేకపోయినా సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయి. ముడుపులు అందకపోతే సక్రమమైన దరఖాస్తులే పెండింగ్‌లో పడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అలాగే సమస్యలపై ఫోన్ ద్వారా సంప్రదించే పౌరుల నంబర్లను బ్లాక్ లిస్ట్‌లో పెడుతున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి.

ఆర్ఐ అందుబాటులో ఉండాలి: ముడి మార్టిన్,ఎం సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శిమండల పరిధిలో ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందాలంటే ఆర్ఐ ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి ముడి మార్టిన్ పేర్కొన్నారు.రెవెన్యూ వ్యవహారాల్లో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల జీతాలపై మాట్లాడడం సరికాదు



తొర్రూరు ఫిబ్రవరి 28( విజన్ ఆంధ్ర)తెలంగాణ విద్యా కమీషన్ రిపోర్టులో ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఉన్నాయని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ధరావత్ కిషన్ నాయక్, బోడా రమేష్ లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమీషన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి తెలంగాణలోని విద్యా వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి నేటి పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులను సూచించాలంటే కమీషన్ మాత్రం ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని కుదించి విద్యా వ్యవస్థకి నిధులు మళ్లించాలనే విధంగా జీతాలపై మాట్లాడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,తరగతి గదికి ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తేనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ ని నిలిపివేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దాదాపు 20 నుండి 25 సంవత్సరాలు పనిచేసిన ఒక్క ప్రమోషనుకు నోచుకోకుండా ఎంతో మంది రిటైర్డ్ అయ్యారని,ఉన్నత పాఠశాల హెచ్‌ఎంల విషయంలో కూడా పదోన్నతులు 50 శాతం మాత్రమే కల్పించాలని కోరడం అక్షేపనీయమని,ప్రస్తుతం లాగే హెడ్మాస్టర్ల పదోన్నతులు ఉండాలని కోరారు.ప్రీ ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు కేవలం ఇంగ్లీష్ మీడియాలోనే బోధన చేయాలనే సిఫారసును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఒకటి నుండి ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే ఉండాలని కోరారు.ఉపాధ్యాయుల జీతభత్యాల విషయం పిఆర్సి పరిధిలో ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని వెంటనే విద్యా కమీషన్ రిపోర్టులో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# నూతన కలెక్టర్‌గా దీపక్ తివారి పదవీ బాధ్యతలు స్వీకరణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా దీపక్ తివారి శనివారం సాయంత్రం 6.00 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, ఎసి ఎల్ బి సుధీర్, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి,నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, విద్య, వైద్యం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారీగా, మండలం వారీగా రివ్యూ చేస్తానని, మీరు చేపట్టే పనులు అభివృద్ధి ఫోటోలు, పూర్తి వివరాల తో నోట్ సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, కాడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.